తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నారరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
బుధవారం
16 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 121
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు



- రక్షణరంగ పరికరాల తయారీలో హైదరాబాద్ ముందు
- దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకం
- రాడార్ కేంద్రానికి శంకుస్థాపనలో రక్షణమంత్రి రాజ్‌నాథ్
- రుణ వ్యవస్థ పటిష్టం చేసుకోవడంలో ముందున్నాం
- సీఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్,**
పార్టీలు వేరైనా దేశాభివృద్ధిలో అందరూ కలిసి ముందుకెళ్లాలని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్ అన్నారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వు ఫారెస్టులో రాడార్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన అనంతరం ఏర్పాటు చేసిన సభలో రక్షణ మంత్రి ప్రసంగించారు. అబ్దుల్ కలాం జయంతి నాడు వీఎల్ఎఫ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. ప్రాజెక్టుకు ఏర్పాటుకు అన్ని విధాలా అండగా నిలిచిన సీఎం రేవంత్‌రెడ్డికి అభినందనలు తెలిపారు. రక్షణరంగ -మిగతా 3 లో




## ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

- దేశీయంగా డేటా భద్రంగానే ఉంటుంది
- టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీని ప్రారంభించిన మోడీ

**న్యూఢిల్లీ**
నాలుగేళ్లకు ఒకసారి జరిగే వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండరైజేషన్ అసెంబ్లీ-2024 ఈవెంట్ ఈ ఏడాది ఢిల్లీలో అట్టహాసంగా మొదలైంది. ఈ ఈవెంట్‌ను ప్రధాని నరేంద్ర -మిగతా 3 లో



## మెస్‌చార్జీల పెంపుపై కసరత్తు పూర్తి చేయండి

- గురుకులాల్లో నాణ్యమైన విద్య అందించాలి
- కార్యదర్శులు బాధ్యత వహించి సందర్శించాలి
- అద్దె భవనాల కిరాయి వెంటనే చెల్లించాలి
- ఉప ముఖ్యమంత్రి భట్టి ఆదేశం

**హైదరాబాద్**
ప్రభుత్వ గురుకుల విద్యాసంస్థల్లో నాణ్యమైన విద్యను అందించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు -మిగతా 3 లో



## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

- పలు పిటిషన్లు కొట్టివేసిన హైకోర్టు

**హైదరాబాద్**
గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్ అయ్యింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పిటిషన్లను హైకోర్టు డిస్మిస్ చేసింది. వివిధ కారణాలతో గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై హైకోర్టులో అభ్యర్థులు పలు పిటిషన్‌లు దాఖలు చేశారు. మంగళవారం ఉదయం ఈ -మిగతా 3 లో

# మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా



- మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్
- జారఖండ్‌లో రెండు విడతల్లో నవంబర్ 13,20న ఎన్నికలు
- రెండు రాష్ట్రాల్లోనూ నవంబర్ 23న ఓట్ల లెక్కింపు
- ఉత్తరప్రదేశ్‌లో 9 అసెంబ్లీ స్థానాలకు 13న ఉప ఎన్నిక
- కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ వెల్లడి

**న్యూఢిల్లీ,**
మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. మహారాష్ట్రలో నవంబర్ 20న ఒకే విడతలో పోలింగ్ జరుపనున్నట్టు సీఈసీ రాజీవ్ కుమార్ ప్రకటించారు. నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. గెజిట్ నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. నామినేషన్ల గడవు అక్టోబర్ 29వ తేదీతో ముగుస్తుంది. నామినేషన్ల పరిశీలన అక్టోబర్ 30న -మిగతా 3 లో



## ఢిల్లీ-షికాగో విమానానికి బాంబు బెదరింపు

అత్యవసరం కెనడాకు మళ్లించిన సిబ్బంది

**న్యూఢిల్లీ,**
దేశీయంగా నడిచే, విదేశాలకు వెళ్లే పలు విమానాలకు బాంబు బెదిరింపులు హెచ్చరికలు రావడం కలకలం సృష్టిస్తోంది. తాజాగా ఢిల్లీ నుంచి షికాగో వెళ్తున్న ఎయిరిండియా విమానానికి బాంబు బెదిరింపు వచ్చింది. దీంతో విమానాన్ని అత్యవసరంగా కెనడా కు మళ్లించినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది. ఢిల్లీ-షికాగో మధ్య నడిచే -మిగతా 3 లో



## వయనాడ్ బరిలో ప్రియాంకా గాంధీ

- అసెంబ్లీ స్థానాల్లో అభ్యర్థుల ఎంపిక బాధ్యత ఖర్గేకు
- ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడి

**ఢిల్లీ:**
కేరళలో ఒక లోక్‌సభ, రెండు అసెంబ్లీ స్థానాల్లో ఉప ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ లోక్‌సభ స్థానం నుంచి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంకా గాంధీ బరిలో దిగుతున్నట్టు ఆ పార్టీ అధికారికంగా ప్రకటించింది. పాలక్కడ్, చెలక్కార (ఎస్సీ) అసెంబ్లీ స్థానాలకు అభ్యర్థులుగా రాహుల్ మమ్‌కూటథిల్, రమ్య హరిదాస్ పేర్లను కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఎంపిక చేశారు.
-మిగతా 3 లో



## రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి

- ఇందుకోసం కేంద్రంతో కలిసి పనిచేస్తాం
- రాజ్‌నాథ్‌కు ఘనంగా స్వాగతం పలికిన సిఎం

**వికారాబాద్,**
రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంతో కలిసి పని చేస్తామని సీఎం రేవంత్ -మిగతా 3 లో

## విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారు

- అద్దెలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్పులకు చెల్లింపుల్లేవు
- రోడ్డెక్కిన విద్యార్థుల సమస్యలు సీఎంకు పట్టడంలేదు: కేటీఆర్




**హైదరాబాద్**
రాష్ట్రంలో విద్యారంగాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా భ్రష్టు పట్టించిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గురుకుల భవనాలకు అద్దె, కాలేజీల యాజమాన్యాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు -మిగతా 3 లో

# లండన్‌లో తొలిసారిగా దసరా అలయ్ బలయ్

-అలయ్ బలయ్- ఉత్సాహంగా వేడుకలు
- హాజరైన ప్రముఖులు



**తరంగాలు-హైదరాబాద్**
హైదరాబాద్ తర్వాత ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా విదేశీ గడ్డపై అలయ్ బలయ్ సంస్కృతికి నాంది పలికారు. కుల,మతాలకు అతీతంగా అందరినీ ఒకే వేదికపై తీసుకురావడమే లక్ష్యంగా యునైటెడ్ కింగ్‌డమ్‌లోని లండన్‌లో దసరా అనంతరం అలరుబలరు ఉత్సవాలు నిర్వహించారు. తెలుగు మాట్లాడే ప్రతి ఒక్కరిని ఇందులో భాగస్వాములను చేశారు. ఈ కార్యక్రమానికి యూకే నలుమూలల నుంచి వచ్చిన మిత్రులు, వివిధ రాజకీయ పార్టీలు, సంస్థలకు చెందిన ప్రముఖులు, డాక్టర్లు, ఇంజినీర్లు, వ్యాపారవేత్తలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంంలో అందరూ ఉత్సాహంగా పాల్గొన్నట్టు కార్యక్రమ నిర్వాహకులు సికా చంద్రశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అలరు బలరును ప్రతి సంవత్సరమూ నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. తెలంగాణ వంటకాలు ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమాన్ని లండన్ సౌత్‌హాల్ మాజీ పార్లమెంటు సభ్యులు వీరేంద్ర శర్మ ప్రారంభించారు. యూకేలో తటస్థ వేదిక ఏర్పాటు కావడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో సంవత్సరాలుగా లండన్‌లో ఉంటూ కూడా ఎంతో మంది మిత్రులను కలుసుకునే అవకాశాలు లేకుండాపోయాయని అభిప్రాయపడ్డారు. ఇప్పుడీ వేదిక ద్వారా కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. అలాగే ఎలాంటి జెండా, అజెండా ఈ కార్యక్రమానికి లేదనీ, ఇది కేవలం స్నేహపూర్వక కలయికేనని వ్యాఖ్యానించారు. జమ్మి ఆకు ఇచ్చి పుచ్చుకుని అందరూ దసరా ఉత్సవాలను జరుపుకోవడం ఆనందంగా ఉందని చంద్రశేఖర్ చెప్పారు.ం

# బీజేపీకి సరితా ఫోగట్ గుడ్‌బై

- ఆప్‌లో చేరిక

**తరంగాలు- న్యూఢిల్లీ:** రాజధానిలో బీజేపీకి ఎదురు దెబ్బ తగిలింది. రెండు వారాల క్రితమే బీజేపీలో చేరిన మాల్వియా నగర్ వార్డ్ కౌన్సిలర్ సరితా ఫోగట్ పార్టీకి గుడ్‌బై చెప్పి తిరిగి ఆప్‌లో చేరారు. స్టాండింగ్ కమిటీ సభ్యుడిని ఎన్నుకునేందుకు సెప్టెంబర్ చివరి వారంలో ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ సమావేశమైంది. దీనికి ఒక రోజు ముందు సరితా ఫోగట్, మరో ఇద్దరు కౌన్సిలర్లు అమ్‌ఆద్మీ పార్టీకి రాజీనామా చేసి బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. దీంతో కార్పొరేషన్‌లో ఆప్ మెజారిటీ కోల్పోయింది. కాగా సరితా ఫోగట్‌ను మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా పార్టీలోకి ఆహ్వానించారు. అరవింద్ కేజ్రీవాల్‌ను ముఖ్యమంత్రి పీఠంపై కూర్చోబెట్టేందుకు సరిత కృషి చేస్తారని చెప్పారు.

# ఎన్నికల్లో ఉచిత హామీలపై సుప్రీం నోటీసులు

-స్పందన తెలియజేయాలంటూ కేంద్రం, ఈసీలకు ఆదేశాలు

**తరంగాలు-న్యూఢిల్లీ:**
ఎన్నికల ప్రచారాల్లో రాజకీయ పార్టీలు చేసే ఉచిత వాగ్దానాలను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై భారత సర్వోన్నత న్యాయస్థానం స్పందించింది. దీనిపై స్పందన తెలియజేయాలంటూ కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్(ఈసీ)ను కోరింది. బెంగళూరుకు చెందిన శశాంక్ జె శ్రీధర దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డి.వై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జస్టిస్ జె.బి పార్దీవాలా, జస్టిస్ మనోజ్ మిశ్రాలతో కూడిన త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపిపై చర్యలు తీసుకున్నది. శశాంక్ పిటిషన్‌ను అడ్వొకేట్ శ్రీనివాసన్ కోర్టుకు సమర్పించారు. ఎన్నికలకు ముందు రాజకీయ పార్టీలు ఉచిత హామీలు ఇవ్వకుండా నిరోధించేలా ఈసీ చర్యలు తీసుకోవాలని పిటిషన్‌లో కోరారు.



అనియంత్రిత ఉచిత హామీలు ప్రభుత్వ ఖజానాపై ఆర్థిక భారం పడేలా చేస్తాయనీ, ఓట్లు పొందిన తర్వాత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చటానికి ఎలాంటి యంత్రాంగమూ లేదని తెలిపింది. ఇదే అంశంపై పెండింగ్‌లో ఉన్న పలు కేసులతో కలిపి దీనిని విచారించాలని సుప్రీంకోర్టు నిర్ణయించింది. తక్షణ విచారణ జరపాలన్న సీనియర్ అడ్వొకేట్ విజరు హన్సారియా, పబ్లిక్ ఇంట్రెస్ట్ లిటిగెంట్ అశ్వినీ ఉపాధ్యాయుల అభ్యర్థన తర్వాత కోర్టు పై విధంగా స్పందించింది. ఉచిత వాగ్దానాలు రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తున్నాయనీ, రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించే ప్రజాకర్షక చర్యలపై పూర్తిగా నిషేధం విధించాలని ఉపాధ్యారు తన పిటిషన్‌లో విజ్ఞప్తి చేశారు. అలాగే, ఈ పద్ధతిని అరికట్టడానికి చర్యలను తీసుకోవాలని ఈసీని కోరారు. ఎన్నికల ముందు ఇచ్చే అహేతుకమైన ఉచిత హామీలు ఓటర్లను ప్రభావితం చేస్తాయనీ, దీంతో ఎన్నికల ప్రక్రియ సమగ్రత దెబ్బ తింటుందని వివరించారు.

# ప్రజలకు సేవ చేయరా?

**తరంగాలు-హైదరాబాద్**
డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ క్యాట్‌లో పిటిషన్లు వేసిన ఐఏఎస్‌లకు చుక్కెదురైంది. ఆంధ్రప్రదేశ్‌కు వెళ్లాల్సిందేనని స్పష్టం చేస్తూ కేంద్ర పరిపాలన ట్రిబ్యునల్(క్యాట్) స్పష్టం చేసింది. ఈనెల తొమ్మిదిన కేంద్రం జారీ చేసిన ఉత్తర్వులను రద్దుచేయాలని కోరుతూ క్యాట్‌ను ఆశ్రయించిన ఐఏఎస్ అధికారులు వాకాటి కరుణ, కె.ఆమ్రపాలి, ఏ. వాణిప్రసాద్, డి.రొనాల్డ్‌రాస్, జి. సృజనకు అక్కడ ఊరట లభించలేదు. పిటిషన్‌పై విచారణ సందర్భంగా క్యాట్ కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఏపీలో ప్రజలు వరదలతో ఇబ్బంది పడుతున్నారు.. అలాంటి చోటుకు వెళ్లి వారికి సేవచేయాలని మీకు లేదా ? ఐఏఎస్‌ల కేటాయింపులపై డీవోపీటీకి పూర్తి అధికారాలు ఉన్నాయి. స్థానికత ఉన్నప్పటికీ స్వాపింగ్ చేసుకునే అవకాశం మార్గదర్శకాల్లో ఉందా ?' అని క్యాట్ ఐఏఎస్‌లను ప్రశ్నించింది. ఏక సభ్య కమిటీ సిఫారసులను డీవోపీటీ పట్టించుకోవడం లేదని ఐఏఎస్ అధికారుల తరపు న్యాయవాది క్యాట్ దృష్టికి తెచ్చారు. సింగిల్‌మెన్ కమిటీ సిఫారసుల ఆధారంగా కేంద్రం ఉత్తర్వులు జారీచేసే ముందు కమిటీ



నివేదికను ఇవ్వలేదన్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు విరుద్ధమని చెప్పారు. ప్రస్తుతం తెలంగాణలో పనిచేస్తున్న వాకాటి కరుణ, వాణిప్రసాద్, ఆమ్రపాలి, రొనాల్డ్‌రాస్ తదితరులు కేంద్రం జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం ఏపీకి వెళ్లాల్సి ఉంది. అలాగే ఏపీలో పనిచేస్తున్న సృజన తెలంగాణకు రావాల్సి ఉంది. ప్రస్తుతం తాము పనిచేస్తున్న రాష్ట్రంలోనే కొనసాగించేలా ఉత్తర్వులు జారీచేయాలనీ, కేంద్రం జారీ చేసిన కేటాయింపు ఉత్తర్వులను రద్దుచేయాలని ఐఏఎస్‌లు తమ పిటిషన్‌లో కోరారు. కేటాయింపుల సమయంలో కేంద్రం తమ అభ్యర్థనలు పరిగణనలోకి తీసుకోలేదన్నారు. డీవోపీటీ ఉత్తర్వులను రద్దుచేయడంతోపాటు ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్న రాష్ట్రాల్లోనే కొనసాగేలా మధ్యంతర ఉత్తర్వులు జారీ చేయాలని క్యాట్‌ను కోరారు. వాదనల అనంతరం డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఆదేశాలు ఇచ్చేందుకు నిరాకరించిన క్యాట్, ప్రతివాదులైన కేంద్రం, డీవోపీటీలకు నోటీసులు ఇచ్చింది. నవంబరు ఐదులోపు కౌంటరు దాఖలు చేయాలని ఆదేశించింది. ఏపీకి వెళ్లాల్సిందేనని స్పష్టం చేస్తూ ఐఏఎస్‌లకు ఆదేశాలు జారీ చేసింది.



తరంగాలు
Tharangalu Daily News Paper
RNI . TELTEL / 2022 / 83463

# దేశాభివృద్ధిలో రాజకీయాలు తగవు

(మొదటి తరువాయి)

పరికరాల తయారీలో హైదరాబాద్‌కు గొప్ప పేరుందని, దేశాభివృద్ధిలో తెలంగాణ పాత్ర కీలకంగా మారిందన్నారు. దేశ భద్రత విషయంలో వీఎల్ఎఫ్ పాత్ర కీలకమన్నారు. కమ్యూనికేషన్ విషయంలో ఈ కమాండ్ సెంటర్ ప్రముఖ పాత్ర పోషిస్తుందని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. కమ్యూనికేషన్ విషయంలో భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలి. సాంకేతికయుగంలో కమ్యూనికేషన్ అనేక రకాలుగా ఉపయోగ పడుతుంది. కమ్యూనికేషన్ రంగంలో పావురాలు, గుర్రాల నుంచి ఇక్కడి వరకు వచ్చాం. తపాలా వ్యవస్థను అనేక ఏళ్లుగా వినియోగించుకున్నాం. ఇప్పుడంతా ఇంటర్నెట్ యుగం.. సమాచారం క్షణాల్లో చేరుతోంది. సమాచార విప్లవం.. ఇవాళ అనేక దేశాలను దగ్గర చేస్తోంది. విద్య, వైద్య రంగాల్లో కీలకపాత్ర పోషిస్తోంది. ఇంట్లో కూర్చునే అనేక కోర్సులు నేర్చుకునే అవకాశం వచ్చింది. వీఎల్ఎఫ్‌కు సహకరించిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు అన్నారు. నావికారంగాన్ని మరింత బలోపేతం చేసేందుకు కట్టుబడి ఉన్నాం. కమ్యూనికేషన్ వ్యవస్థను పటిష్ఠం చేసుకోవడం అనివార్యం. ఇండోపసిఫిక్ ప్రాంతంలో పుష్కలంగా ఖనిజ సంపద ఉంది. సముద్రంపై ఆధిపత్యం సాధించిన వాళ్లే మరింత అభివృద్ధి చెందుతారు. సముద్రంపై ఆధిపత్యం ఆంగ్లేయుల విస్తరణకు ఎంతో ఉపయోగపడింది. అత్యాధునిక పరికరాల ద్వారా రక్షణరంగాన్ని బలోపేతం చేస్తాం. దేశ రక్షణ విషయంలో ఎట్టిపరిస్థితుల్లోనూ రాజీ పడబోము. దేశ రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి ఒత్తిళ్లు వచ్చినా వెనక్కి తగ్గం. వీఎల్ఎఫ్ వల్ల స్థానికులపై ఎలాంటి చెడు ప్రభావం ఉండదు. స్థానికులకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని రాజ్‌నాథ్‌సింగ్ తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా మంత్రులు, ప్రజాప్రతినిధులతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కేంద్రాన్ని మూడేళ్లలో పూర్తి చేసేందుకు కేంద్రం ప్లాన్ రెడీ చేసింది. వెరీ లో ఫ్రీక్వెన్సీ నేవీ రాడర్ కేంద్రాన్ని ఇక్కడ ఏర్పాటుకు ఎప్పుడో కేంద్రం ఓకే చెప్పింది. ఇన్ని రోజులకు మంగళవారం భూమిపూజ జరిగింది. మధ్యాహ్నం 12 గంటల 55 నిముషాలకు భూమిపూజ జరిగింది. దేశంలోనే అతిపెద్ద రెండో వీఎల్ఎఫ్ నేవీ రాడార్ సెంటర్‌గా దీన్ని 2027 నాటికి పూర్తి చేయాలని కేంద్రం సంకల్పించింది. దీని నిర్మాణానికి 2,900 ఎకరాల అటవీ భూమిని ఈస్టర్న్ నావెల్ కమాండ్‌కు రాష్ట్ర ప్రభుత్వం అప్పగించింది. ఈ భూమి అప్పగింతతో ఇక్కడ రాడార్ స్టేషన్ ఏర్పాటుకు మార్గం సులభమైంది. ఈ రాడార్‌లో సదుపాయాలు కల్పించేందుకు ఈ అటవీ ప్రాంతం చుట్టూ దాదాపు 24 కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మిస్తారు. ఇప్పుడు శంకుస్థాపన చేసిన ప్రాంతంలో రాడార్ స్టేషన్‌తోపాటు 2500 మంది నివాసం ఉండేలా టౌన్‌షిప్‌ను నిర్మించనున్నారు. అందులో స్కూల్స్, హాస్పిటల్, ఇతర మౌలిక సదుపాయాలు కల్పిస్తారు. ఇక్కడ దాదాపు 500 మందికిపైగా నేవీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పని చేస్తారు. రాడార్ కేంద్రానికి శంకుస్థాపన చేసిన తర్వాత వికారాబాద్ పూడూర్‌లో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడారు. దేశ రక్షణలో తెలంగాణ రాష్ట్రం మరో కీలక అడుగు ముందుకు వేయబోతోందన్నారు. దేశ రక్షణకు సంబంధించి కీలకమైన డిఫెన్స్, ఎన్.ఎఫ్.సీ లాంటి కేంద్రాలకు హైదరాబాద్ గుర్తింపు పొందింది. కొందరు వీఎల్ఎఫ్‌ను వివాదం చేస్తున్నారు. వీఎల్ఎఫ్‌తో ప్రజలకు అన్యాయం జరుగుతుందని అపోహలు కలిగించే ప్రయత్నం చేస్తున్నారు. తమిళనాడులోనూ 1990లో ఇలాంటిదే ప్రారంభించారు. అక్కడి ప్రజలకు ఎలాంటి నష్టం జరగలేదు. దేశంలో రెండో వీఎల్ఎఫ్ మన ప్రాంతంలో రావడం గర్వకారణమని అన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాధాన్యతను తెలంగాణ సమాజం గుర్తించాలి. వివాదాలకు తెరలేపుతున్నవారు దేశ రక్షణ గురించి ఆలోచన చేయాలి. దేశం ఉంటేనే మనం ఉంటాం.. మనం ఉంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. దేశ రక్షణ కోసం ఏర్పాటు చేసే ప్రాజెక్టులను కూడా రాజకీయాల మోసం వివాదం చేసేవారికి కనువిప్పు కలగాలి. 2017లోనే భూ బదలాయింపు, నిధుల కేటాయింపు లాంటి పూర్తి నిర్ణయాలన్నీ గత ప్రభుత్వ హయాంలోనే జరిగాయని తెలియజేశారు. 'ప్రాజెక్టును ప్రారంభించాలని రాజ్ నాథ్ సింగ్ అడగ్గానే మేం కొనసాగించాం. దేశ రక్షణ విషయంలో రాజీ పడొద్దనే పనులు ప్రారంభించాలని అధికారులను ఆదేశించా.. పర్యావరణ ప్రేమికులకు నేను ఒకటే చెబుతున్నా... దేశం, దేశ ప్రజలు సురక్షితంగా ఉంటేనే పర్యావరణ రక్షణ గురించి ఆలోచించగలం... దేశ భద్రతకు సంబంధించిన ప్రాజెక్ట్ ను వివాదాస్పదం చేయడం సమంజసం కాదు.. ఎన్నికలప్పుడు మాత్రమే పార్టీలు, రాజకీయాలు... దేశ రక్షణ విషయంలో కలిసికట్టుగా ముందుకెళ్లాలి. వీఎల్ఎఫ్ ను ముందుకు తీసుకెళ్లేందుకు మా ప్రభుత్వం పూర్తి మద్దతుగా ఉంటుందని తెలిపారు. రాడార్ ఏర్పాటు ప్రాంతంలో గుడికి వచ్చేందుకు ప్రజలకు అనుమతి ఇవ్వాలని రాజ్‌నాథ్‌కు విజ్ఞప్తి చేశారు.

## మహారాష్ట్ర, జార్ఖండ్‌లో మోగిన ఎన్నికల నగారా

(మొదటి తరువాయి)

జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 4వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 25వ తేదీలోగా ఎన్నికలు ముగియాల్సి ఉంటుంది. జార్ఖాడ్ అసెంబ్లీ ఎన్నికలు రెండు విడతలుగా జరగనున్నట్టు సీఈసీ ప్రకటించారు. తొలి విడత నవంబర్ 13, రెండో విడత నవంబర్ 20న జరుగుతుంది. తొలి విడత ఎన్నికలకు అక్టోబర్ 18న నోటిఫికేషన్ వెలువడుతుంది. అక్టోబర్ 25తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 28న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 30తో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగుస్తుంది. తొలి విడతలో భాగంగా 43 నియోజకవర్గాలకు నవంబర్ 13న పోలింగ్ జరుగుతుంది. రెండో విడత నోటిఫికేషన్ అక్టోబర్ 22న వెలువడుతుంది. అక్టోబర్ 29తో నామినేషన్ల గడువు ముగుస్తుంది. అక్టోబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణ గడువు నవంబర్ 1వ తేదీతో ముగుస్తుంది. నవంబర్ 20న రెండో విడత పోలింగ్ జరుగుతుంది. నవంబర్ 23న కౌంటింగ్ జరిపి ఫలితాలు ప్రకటిస్తారు. కాగా, 288 మంది సభ్యులున్న మహారాష్ట్ర అసెంబ్లీ గడువు నవంబర్ 26తో ముగుస్తోంది. ఈలోపు ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. 81 స్థానాలున్న జార్ఖాండ్ అసెంబ్లీ గడువు వచ్చే ఏడాది జనవరి 5వ తేదీతో ముగుస్తుంది. మహారాష్ట్రలో బిజేపీ, శివసేన, ఎన్‌సీపీతో కూడిన మహాకూటమి ప్రభుత్వం అధికారంలో ఉండగా, జార్ఖాండ్‌లో జెఎంఎం అధికారంలో ఉంది. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని 9 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికల తేదీని కూడా ఎన్నికల కమిషన్ మంగళవారంనాడు ప్రకటించింది. నవంబర్ 13న పోలింగ్ జరుగనుండగా, నవంబర్ 23న ఫలితాలు ప్రకటిస్తారు. మహారాష్ట్ర, జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను కూడా ఇదే రోజు ప్రకటిస్తారు. కాగా, ఉత్తరప్రదేశ్‌లో ఉప ఎన్నికలు జరుగనున్న 9 అసెంబ్లీ స్థానాల్లో మీరాపూర్, కుందర్కి, ఘజియాబాద్, ఖైర్, కర్హాల్, సిషామౌ, ఫూల్పూర్, కతెహారి, మజవాన్ ఉన్నాయి. వీటిలో నాలుగు స్థానాలను సమాజ్‌వాదీ పార్టీ గెలుచుకోగా, బీజేపీ 3, రాష్ట్రీయ లోక్‌దళ, నిషద్ పార్టీ చెరో స్థానం గెలుచుకున్నాయి. ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గెలుపొందిన ఆయా పార్టీల నేతలు తాము గెలిచిన అసెంబ్లీ స్థానాలను వదులుకోవడంతో యూపీలోని 9 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ ఉప ఎన్నికలు అనివార్యమయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీకి యూపీలో ఎదురుదెబ్బ తగలడంతో ఈ అసెంబ్లీ ఉప ఎన్నికలు ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు గట్టి సవాలనే చెప్పాలి.

## మెస్‌చార్జీల పెంపుపై కసరత్తు పూర్తి చేయండి

(మొదటి తరువాయి)

అన్నారు. మంగళవారం గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భట్టి మాట్లాడుతూ బోధన జరుగుతున్న తీరుపై నిపుణులతో పర్యవేక్షణ జరిపించి ఉపాధ్యాయులకు అవసరమైన సూచనలు, సలహాలు ఇప్పించాలని కోరారు. విద్యార్థుల మెస్, కాస్మోటిక్స్ బిల్లులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తున్నామని వివరించారు. అధికారులు ఈ విషయాలకే పరిమితం కాకుండా బోధనలో నాణ్యతను పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. టీచింగ్, లెర్నింగ్, మెటీరియల్ (టీఎల్ఎం) వినియోగం పెంచాలనీ, కంప్యూటర్లు, సైన్స్ ఇతర ల్యాబ్‌ల వినియోగాన్ని విస్తృతం చేయాలని కోరారు. గురుకుల విద్యాసంస్థల కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించాలనీ, ప్రతిరోజూ ఒక పాఠశాలను సందర్శించాలని సూచించారు. వెళ్లామా, వచ్చామా అన్న పద్ధతిలో కాకుండా సగం పూట అక్కడే ఉండి అన్ని రకాల విషయాలను సమీక్షించాలని ఆదేశించారు. నెలాఖరులోగా కార్యదర్శులు ఎన్ని విద్యాసంస్థలను సందర్శించారు, ఏ ఏ అంశాలను గమనించారు, ఏ చర్యలు చేపట్టారు అనే విషయాలపై నివేదిక ఇవ్వాలని కోరారు.

## ఢిల్లీ-షికాగో విమానానికి బాంబు బెదరింపు

(మొదటి తరువాయి)

ఎయిరిండియా విమానం ఏఐ127 మంగళవారం దిల్లీ నుంచి బయలుదేరింది. ఈ క్రమంలోనే విమానానికి భద్రతా ముప్పు పొంచి ఉందంటూ ఆన్‌లైన్‌లో ఓ పోస్టు కనిపించింది. ముందుజాగ్రత్త చర్యగా విమానాన్ని కెనడాలోని ఇకాలూట్ ఎయిర్‌పోర్టుకు మళ్లించినట్లు ఎయిరిండియా పేర్కొంది. భద్రతా నిబంధనల ప్రకారం విమానంతోపాటు ప్రయాణికులందరినీ క్షుణ్నంగా తనిఖీ చేస్తామని తెలిపింది. ఈ పక్రియ పూర్తయ్యే వరకు ప్రయాణికులకు సహాయం చేసేందుకు అక్కడి ఎయిర్‌పోర్టు విభాగాలన్నింటినీ అప్రమత్తం చేశామని, అనంతరం తిరిగి వారి ప్రయాణం కొనసాగుతుందని ఎయిరిండియా ఓ ప్రకటన విడుదల చేసింది. అయితే, మంగళవారం తెల్లవారుజామున దిల్లీ నుంచి బయలుదేరిన ఈ విమానం అమెరికా కాలమానం ప్రకారం ఉదయం 7గంటలకు షికాగో చేరుకోవాల్సి ఉంది. ఆన్‌లైన్ ట్రాకింగ్ ప్రకారం ప్రస్తుతం ఆ విమానం ఇంకా కెనడాలోని ఎయిర్‌పోర్టులోనే ఉన్నట్లు సమాచారం.

## విద్యారంగాన్ని భ్రష్టు పట్టించారు

(మొదటి తరువాయి)

ఇవ్వని సర్కారు మూసీ కోసం రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు చేసేందుకు సిద్ధపడిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రయివేటు డిగ్రీ, పీజీ కాలేజీలను నిరవధికంగా మూసేయడంతో విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యాశాఖకు మంత్రి లేరనీ, వారి సమస్యలను వినే ఓపిక సీఎం రేవంత్ రెడ్డికి లేదని ఎద్దేవా చేశారు. వెంటనే ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలు, స్కాలర్‌షిప్‌లు చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు అన్యాయం చేస్తామంటే బీఆర్ఎస్ సహించేది లేదని హెచ్చరించారు. పేద, మధ్యతరగతి విద్యార్థులను చదువుకు దూరం చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కుట్ర చేస్తున్నారని విమర్శించారు. గురుకులాలను, ఉన్నత విద్యను నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. ప్రయివేటు కాలేజీలకు బకాయిలు చెల్లించకుండా అవి మూసేసే పరిస్థితిని రేవంత్ సర్కార్ తెచ్చిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలేజీ యాజమాన్యాలు ముందే హెచ్చరించినా ప్రభుత్వం తోలుమందంగా వ్యవహరించిందని కేటీఆర్ మండిపడ్డారు. పేరుకుపోయిన బకాయిల కారణంగా చదువులు పూర్తి చేసిన విద్యార్థులు కాలేజీ యాజమాన్యాల నుంచి సర్టిఫికెట్లు పొందలేకపోతున్నారని తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం విద్యార్థులు రోడ్లపై ధర్నాలు చేస్తున్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నదని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. మూసీ సుందరీకరణ కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామని చెబుతున్న ప్రభుత్వం వద్ద పేద, మధ్య తరగతి విద్యార్థులు చదువు కొనసాగించేందుకు అయ్యే డబ్బు లేదా అని కేటీఆర్ ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సమయంలో అంతకు ముందు ప్రభుత్వం బకాయిలు పెట్టిన రూ. 2 వేల కోట్ల ఫీజు బకాయిలను బీఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించిందని ఈ సందర్భంగా కేటీఆర్ గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి సర్కారుకు పాలనానుభవం లేదనీ, పేద ప్రజల బాధలు తెలియవని విమర్శించారు. వెంటనే ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలతో పాటు విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లను అందించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రెండు మూడు రోజుల్లో సమస్యను పరిష్కరించకుంటే ప్రభుత్వంపై ఒత్తిడి పెంచే విధంగా విద్యార్థులతో కలిసి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు.

## ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లు

(మొదటి తరువాయి)

మోదీ ప్రారంభించారు. కేంద్రమంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో కలిసి ఎగ్జిబిషన్‌లోని స్టాళ్లను పరిశీలించారు. దేశీయ ఆవిష్కరణలు ప్రదర్శించేందుకు నిర్వహించే ఇండియన్ మొబైల్ కాంగ్రెస్ ఈవెంట్ 8వ ఎడిషన్‌ను కూడా ఈ కార్యక్రమంలోనే నిర్వహించారు. ఈ సందర్భంగా డేటా సెంటర్ల గురించి రిలయన్స్ జియో ఛైర్మన్ ఆకాశ్ అంబానీ ప్రస్తావించారు. 'ఆత్మనిర్భర్'లో భాగంగా.. డేటా సెంటర్లను భారత్‌లో నెలకొల్పే సామర్థ్యం ఉన్నందున అవి దేశంలోనే ఉండాలని ఆకాశ్ అన్నారు. డేటా సెంటర్ పాలసీ 2020 ముసాయిదాను నవీకరించే పక్రియను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. దీంతో భారత్‌లోని డేటా మొత్తం ఇక్కడి డేటా సెంటర్‌లోనే ఉంటుందన్నారు. భారత్ ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవాలని ఆకాశ్ అంబానీ అన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం.. ఇలా ప్రతి రంగంలోనూ ముందుకెళ్లేందుకు ఏఐ ఓ విప్లవాత్మక సాధనమని పేర్కొన్నారు. అందుకే ఏఐ, మెషిన్ లెర్నింగ్ డేటా సెంటర్‌లు ఏర్పాటుచేసేందుకు సిద్ధంగా ఉన్న కంపెనీలను ప్రభుత్వం ప్రోత్సహించాలన్నారు. మొదటిసారి భారత్‌లో జరుగుతున్న డబ్ల్యూటీఎస్ఏ కార్యక్రమంలో పాల్గొనేందుకు 190 దేశాల నుంచి 3,000 మంది పారిశ్రామిక, సాంకేతికత నిపుణులు హాజరయ్యారు. 'ది ఫ్యూచర్ ఈ నౌ' థీమ్‌తో నిర్వహిస్తున్న ఈవెంట్‌లో 120కి పైగా దేశాల నుంచి 400కు పైగా ఎగ్జిబిషన్లు, 900కు పైగా స్టార్టప్‌లు ప్రదర్శించారు.

## గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షకు లైన్ క్లియర్

(మొదటి తరువాయి)

పిటిషన్లపై హైకోర్టులో విచారణకు వచ్చింది. గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షలపై దాఖలైన రెండు పిటిషన్లను హైకోర్టు కొట్టివేసింది. గ్రూప్ 1లో తప్పుడు ప్రశ్నలను తొలగించాలని ఒక పిటిషన్ దాఖలవగా.. ప్రిలిమినరీ కీ లో తప్పులు ఉన్నాయని, కీ ని రీ నోటిఫికేషన్ చేయాలని మరో పిటిషన్‌ను అభ్యర్థులు దాఖలు చేశారు. తప్పుడు ప్రశ్నలు తొలగించి మళ్లీ మెరిట్ జాబితాను విడుదల చేయాలని పిటిషనర్లు కోరారు. ఈ పిటిషన్ల పై మంగళవారం హైకోర్టులో విచారణ జరిగింది. త్వరలో గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలు జరగబోతున్నాయని ఈ సమయంలో న్యాయస్థానం జోక్యం చేసుకుంటే మెయిన్స్ విద్యార్థులు నష్టపోతారని టీజీపీఎస్సీ కోర్టుకు తెలియజేసింది. ప్రభుత్వ వాదనలతో ఏకీభవించిన హైకోర్టు పిటిషన్‌లను కొట్టివేసింది. దీంతో ఈనెల 21 నుంచి గ్రూప్ -1 మెయిన్స్ పరీక్షలు యథావిధిగా జరగనున్నాయి. మరోవైపు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్ టికెట్లు అందుబాటులోకి వచ్చాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీసు కమిషన్ వెబ్‌సైట్ నుంచి అభ్యర్థులు ఈ హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ నెల 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు జరగనున్న విషయం తెలిసిందే. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు మెయిన్స్ పరీక్షలు రాయనున్నారు. ఈ పరీక్షలను హెచ్ఎండీఏ పరిధిలో నిర్వహిస్తున్నారు. హాల్‌టికెట్లు పరీక్ష ప్రారంభమయ్యే ఒక రోజు ముందు వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు వెల్లడించారు. మెయిన్స్ పరీక్షలు మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరగనున్నాయి. అభ్యర్థులు పరీక్ష ప్రారంభానికి కనీసం 30 నిమిషాల ముందుగా పరీక్ష హాల్‌లోకి చేరుకోవాల్సి ఉంటుంది. మధ్యాహ్నం 12.30 గంటల నుంచి 1.30 గంటల వరకు అభ్యర్థులను అనుమతించనున్నట్టు అధికారులు వెల్లడించారు. ఆ తర్వాత వచ్చే వారిని అనుమతించబోమని స్పష్టంచేశారు. మెయిన్స్‌లో భాగంగా ప్రతి అభ్యర్థి ఆరు పేపర్లకు సంబంధించి పరీక్షలు రాయాల్సి ఉంటుంది.

## వయనాడ్ బరిలో ప్రియాంకా గాంధీ

(మొదటి తరువాయి)

ఈ విషయాన్ని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ వెల్లడిం చారు. కాంగ్రెస్ తాజా నిర్ణయంతో ప్రియాంకా గాంధీ తొలిసారి ప్రత్యక్ష ఎన్నికల బరిలో దిగుతున్నట్లైంది. లోక్‌సభ ఎన్నికల్లో రెండు స్థానాల నుంచి గెలిచిన రాహుల్.. కీలకమైన ఉత్తర్ ప్రదేశ్‌లోని రాయబరేలీలోనే కొనసాగాలని గతంలో నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలో కేరళలోని వయనాడ్‌ను వదులుకోవడంతో అక్కడ ఉప ఎన్నిక అనివార్యమైంది. దీంతో ఇక్కడి నుంచి ప్రియాంకా గాంధీని పోటీ చేయించాలని ఖర్గే నివాసంలో జులైలో జరిగిన సమావేశంలో నిర్ణయించిన విషయం తెలిసిందే. వయనాడ్ నుంచి ప్రియాంక ఎన్నికైతే తొలిసారిగా ఆమె పార్లమెంటులో అడుగుపెడతారు. మహారాష్ట్ర, జార?ండ్ అసెంబ్లీ ఎన్నికలతో పాటు 15 రాష్ట్రాల్లో రెండు లోక్‌సభ, 48 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలకు ఈసీ మంగళవారం షెడ్యూల్ ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే కాంగ్రెస్ కేరళకు సంబంధించి తమ అభ్యర్థులను ప్రకటించింది. వయనాడ్ లోక్‌సభ సీటుతో పాటు రెండు అసెంబ్లీ స్థానాలకు నవంబర్ 13న పోలింగ్ జరగనుంది.

## రాజకీయాలకతీతంగా రాష్ట్ర అభివృద్ధి

(మొదటి తరువాయి)

రెడ్డి పేర్కొన్నారు. దేశంలో అతిపెద్ద రాడార్ స్టేషన్ గా పూడూరు మండలంలో ఏర్పాటు చేసిన కేంద్రం నిలుస్తుందని సీఎం అన్నారు. వికారాబాద్ జిల్లా పూడురు మండలంలో భారత నేవీ ఏర్పాటు చేస్తోన్న రాడార్ స్టేషన్ శంకుస్థాపన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్, రాష్ట్ర మంత్రి కొండా సురేఖ, ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. రాడార్ స్టేషన్ కు భూమిపూజ చేసిన అనంతరం సీఎం మాట్లాడుతూ.. దేశ రక్షణలో తెలంగాణ భాగస్వామ్యం కీలకమన్నారు. ఈ సందర్భంగా రాజ్‌నాథ్‌కు సిఎం రేవంత్ ఘనంగా స్వాగతం పలికారు. హైదరాబాద్ దేశ రక్షణకు సంబంధించి కీలకమైన నగరం. తెలంగాణకు మూడు వైపులా సముద్రం ఉంది. ఇక్కడ వీఎల్ఎఫ్ నిర్మాణంతో సముద్ర ప్రాంతం నుంచి చొరబడే ముష్కరుల నుంచి రక్షణ లభిస్తుంది. ఈ స్టేషన్ తో అనర్థాలు జరుగుతాయని కొందరు అపోహలు కలిగించే ప్రయత్నం చేశారు. కానీ తమిళనాడులో 34 ఏళ్లుగా ఉంది. అక్కడ ఎలాంటి ప్రమాదం జరగలేదు. దేశ రక్షణ కోసం రాజీపడొద్దనే ప్రాజెక్టుకు అనుమతులు ఇచ్చారు. దేశ రక్షణ విషయంలో రాజకీయాలు చేయం. కేంద్రంతో కలిసి నడుస్తాం. దేశ రక్షణ కోసం పెడుతున్న ప్రాజెక్టులపై రాజకీయం చేసేవారు పునరాలోచించుకోవాలి . రాడార్ స్టేషన్ నిర్మాణంలో రాష్ట్ర ప్రభుత్వ సహకారం ఉంటుంది. దేశభద్రత చాలా ముఖ్యం. రాడార్ స్టేషన్ పై కొందరు లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారు. దేశ రక్షణకు సంబంధించిన విషయాన్ని కూడా రాజకీయం చేయడం తగదు. బీఆర్ఎస్ పదేళ్లు అబద్దాలు చెప్పింది. ఇప్పుడు దేశ రక్షణకు సంబంధించిన అంశంలో కూడా బీఆర్ఎస్ నేతలు అవే అబద్దాలు చెబుతున్నారని సీఎం రేవంత్ విమర్శించారు.

# ఖమ్మం నగరాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

-రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల

-నిపుణుల కమిటీ సూచనల ప్రకారం రిటైనింగ్ వాల్ డిజైన్

-పేదలకు పునరావాసం కల్పించిన తర్వాత ఆక్రమణల తొలగింపు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** రాష్ట్రంలోని ఇతర నగరాలకు,పట్టణాలకు మన ఖమ్మం నగరం ఆదర్శంగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార,చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంగళవారం మంత్రి,ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని 46వ డివిజన్ సారథి నగర్ లో పర్యటించి టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులు ఒక కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టిన స్మార్ట్ వాటర్ డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, సెప్టెంబర్ నెలలో అకస్మాత్తుగా భారీ వరదలు వచ్చినప్పటికీ ప్రాణ నష్టం అధికంగా జరగకుండా ప్రజలలో ఉంటూ సేవలు అందించిన ప్రజా ప్రతినిధులకు,ప్రభుత్వ సిబ్బందికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.మున్నేరు వరద,చెరువుల నుంచి వచ్చే వరద పట్టణాన్ని ముంచే పరిస్థితి మరోసారి రాకుండా రిటైనింగ్ వాల్ నిర్మాణానికి,వరద ఎటు నుంచి వచ్చి ఎలా వెళ్లాలో డిజైన్ చేసేందుకు నిపుణుల కమిటీని నియమించమని ముఖ్యమంత్రిని కోరడం జరిగిందని,భవిష్యత్తులో ఎటువంటి తప్పులు జరగకుండా పకడ్బందీగా వరద నివారణ చర్యలు ప్రభుత్వం చేపడుతుందని మంత్రి అన్నారు.ప్రస్తుతం నిర్మించే మురుగునీటి కాలువల డిజైన్ సైతం పక్కాగా ఉండాలని,మురికి కాలువ నిర్మాణం చివరి వరకు వెళ్లే విధంగా చూడాలని,వీటి నిర్మాణం వల్ల భవిష్యత్తులో ఎటువంటి సమస్యలు రావద్దని మంత్రి ఇంజనీర్లకు సూచించారు. నాలాలు,నీటి ప్రవాహాలలో ఉన్న ఆక్రమణలను తొలగించే సమయంలో మానవతా దృక్పథంతో ఉండాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలలో ఉన్న పేదలకు ఇండ్లు,ఇళ్ల స్థలాలు మరో చోట అందించి,వారిని తరలించిన తర్వాత ఆక్రమణలను తొలగించాలని మంత్రి తెలిపారు. ఆక్రమణలు తొలగించిన తర్వాతనే నిర్మాణ పనులు ప్రారంభించాలని,ఆయా డివిజన్ల లో కార్పొరేటర్లు పేద ప్రజలతో చర్చించి వారికి మెరుగైన పునరావాసం కల్పించి,వచ్చే వర్షాకాలం నాటికి కాలువ నిర్మాణ పనులు పూర్తయ్యే విధంగా చూడాలని మంత్రి అన్నారు.ఖమ్మంలో వరద నివారణ చర్యలకు ప్రభుత్వం వందల కోట్లు ఖర్చు చేస్తుందని,వీటిని సరిగ్గా వినియోగించుకోవాలని,మురికి కాలువ నిర్మాణాలు నాణ్యతతో పూర్తి చేయాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన మురికి కాలువల నిర్మాణాలు పనులు పూర్తి చేసుకోవడం వల్ల ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే మన ఆరోగ్యం బాగుంటుందని ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరు సహకరించాలని మంత్రి కోరారు. నగరంలో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని,ప్రజలు తడి, పొడి చెత్త వేర్వేరు చేసి మున్సిపల్ సిబ్బందికి అప్పగించాలని, చెత్తను కాల్వలో వేయవద్దని మంత్రి ప్రజలకు సూచించారు. ఖమ్మం పట్టణానికి అవసరమైన నిధులు ముఖ్యమంత్రిని అడిగి తీసుకొని వస్తానని, నగరాన్ని పరిశుభ్రమైన, ఆరోగ్యవంతమైన ఖమ్మంగా తీర్చిదిద్దాలని,ఖమ్మం నగరంలో మంచి చదువు, వైద్యం,రోడ్లు అందుబాటులోకి రావాలని, ప్రజలంతా ఎటువంటి భేదాలు లేకుండా ఐక్యమత్యంతో ఉండాలని, రాష్ట్రంలోని ఇతర నగరాలకు ఖమ్మం ఆదర్శంగా నిలవాలని,ఇందుకు మనమంతా కృషి చేయాలని మంత్రి పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు,నగర మేయర్ పునుకొల్లు నీరజ,నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య,46వ డివిజన్ కార్పొరేటర్ కన్నం వైష్ణవి, కార్పొరేటర్ కమర్తపు మురళీ,ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ లో ఉన్న విశ్వకర్మ లబ్ధిదారులను వెంటనే ఎంపిక చేయాలి



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో శెట్టిపాలెం పంచాయతీ పరిధిలో గత రెండు నెలలుగా పెండింగ్లో ఉన్న 100మంది విశ్వకర్మ యోజన లబ్ధిదారుల జాబితా సకాలంలో పూర్తి చేయాలని గ్రామపంచాయతీ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమా భరత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పేదల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకం లబ్ధిదారుల ఎంపిక గ్రామపంచాయతీలో కుంటుపడింది అని శెట్టిపాలెం గ్రామపంచాయతీ పరిధిలో దాదాపు 2 నెల ల నుండి 100 మంది విశ్వకర్మ యోజన పథకంకు అర్హత కలిగిన లబ్ధిదారులు ఉన్నారని వారిని గ్రామపంచాయతీ నుండి ఎంపిక చేయకపోవడంతో లబ్ధిదారులు చాలా ఇబ్బంది పడుతున్నారని గ్రామపంచాయతీ సిబ్బంది ఇప్పటికైనా తక్షణమే పెండింగ్ లో ఉన్న లబ్ధిదారులను ఎంపిక సక్రమంగా జరపాలని ఆయన కోరారు.వారితోపాటు బీజేపీ మండల కార్యదర్శి పెదమాం ప్రసాద్, బూతు అధ్యక్షులు అలకుంట్ల మహేష్, సతీష్ లు ఉన్నారు.

## క్రీడా ప్రాంగణాల్లో వసతులు ఏర్పాటు చేయాలి

-క్రీడాశాఖ చైర్మన్ శివసేనా రెడ్డిని సన్మానించిన రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఉమ్మడి ఖమ్మం జిల్లా :** క్రీడా ప్రాంగణాల్లో అన్నీ విధాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డి సి ఎం ఎస్ చైర్మన్,రాష్ట్ర మార్క్ ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు క్రీడా శాఖా చైర్మన్ ను కోరారు.తెలంగాణా రాష్ట్ర స్పోర్ట్స్ అధారిటి చైర్మన్ కె.శివసేనారెడ్డి కొత్తగూడెం నియోజకవర్గం పర్యటన సందర్భంగా సిఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీలో చైర్మన్,అధికారులతో పాటు కొత్వాల పాల్గొన్నారు. పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనివాసకాలనీ వద్ద గల క్రీడా ప్రాంగణంను క్రీడా చైర్మన్ సందర్శించారు.టెన్నిస్ కోర్టును,ఆర్చరీ కోర్టును పరిశీలించారు.ఈ సందర్భంగా కొత్వాల సన్మానించారు.ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పాల్వంచలో స్విమ్మింగ్ పూల్,ఇండోర్ స్టేడియం,వాకింగ్ ట్రాక్,400 మీటర్ రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని అన్నారు.యువతను క్రీడల వైపు మళ్ళించేలా ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహించాలని కొత్వాల అన్నారు.ఈ కార్యక్రమాల్లో జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆఫీసర్ ఎం.పరంధామరెడ్డి, వై.వెంకటేశ్వర్లు, జి.యుగందర్ రెడ్డి, చీకటి కార్తీక్, కబీర్,అన్నం వెంకటేశ్వర్లు,కె.మహిధర్, కొండం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## అత్యుదయ లక్ష్యమే బిజెపి మూల సిద్ధాంతం...

-సాధినేని శ్రీనివాస్ రావు



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాధినేని శ్రీనివాసరావు పాల్గొని ఇంటింటికి తిరుగుతూ బిజెపి సభ్యత్వాలను చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ దేశ అభివృద్ధి బీజేపీతోనే సాధ్యమవుతుంది అని గత 10లో నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి దీనికి నిదర్శమని బిజెపి మూల సిద్ధాంతమే చిట్టచివరి పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరువ అయ్యే అత్యుదయ సిద్ధాంతం అని ఈ దేశానికి మూలాధారమైన సనాతన ధర్మ రక్షణకు బిజెపి కాబట్టి అయోధ్య లో రామ్ మందిరం ప్రశాంత వాతావరణంలో పూర్తి చేసుకునేల చేసింది అన, ప్రతి కేంద్ర ప్రభుత్వ పథకం లోను మధ్యతరగతి పేదలకు పెద్దపీట వేసిన విషయం ప్రజలందరికీ స్పష్టంగా పదేళ్లలో అర్థం అవుతుందని దేశ అభివృద్ధి కోసం పాటుపడే భారతీయ జనతా పార్టీని ప్రతి ఒక్కరు ఆదరించాలని కార్యకర్తలు అందరూ కూడా పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బంటు సైదులు బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, మండల పార్టీ కార్యదర్శి పెదమాం ప్రసాద్, నరేష్, బూత్ అధ్యక్షులు ఆలకుంట్ల మహేష్, ఈట మహేష్, మాజీ వార్డు సభ్యులు వెంకటేశ్వర్లు దుండిగల ప్రశాంత్, సతీష్, చరణ్ మహేష్, మధు, తదితరులు పాల్గొన్నారు

## కొరటికల్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన డిఇఓ





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం కొరటికల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం రోజు తనిఖీ చేసిన జిల్లా విద్యాశాఖ అధికారి కందుల సత్యనారాయణ.వారు 9వ ,10వ, తరగతి విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు , మధ్యాహ్న భోజన బియ్యం నిల్వల రికార్డ్ లను తనిఖీ చేసి మధ్యాహ్నం భోజనం రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. తదనంతరం ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి విద్యార్థుల కు నాణ్యమైన విద్య అందించి వారి భవిష్యత్ కు పునాది వేయాలని , విద్యార్థుల సంఖ్య పెంచుకోవాలని సూచించారు. విద్యార్థులు ఉంటనే విద్యా వ్యవస్థ ఉంటది అని అన్నారు. ఈ సమావేశంలో హైస్కూలు హెడ్మాస్టర్ డి వెంకన్న, ఉపాధ్యాయులు రవి, వరప్రసాద్ , శ్రీనివాస చారి, అనురాధ , వెంకటేశంలు పాల్గొన్నారు.

## కామ్రేడ్ ఓంకార్ 16వ వర్ధంతిని జయప్రదం చేయండి..

-ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, నగర కార్యదర్శి కామ్రేడ్ సుంచు జగదీశ్వర్...






**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:** ఎంసిపిఐ వ్యవస్థాపకులు, నర్సంపేట మాజీ శాసనసభ్యులు,తెలంగాణ సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ మద్ది కాయల ఓంకార్ 16వ వర్ధంతి సభను జయప్రదం చేయాలని ఎంసిపిఐయు జిల్లా సహాయ కార్యదర్శి నర్రా ప్రతాప్, ఎంసిపిఐయు నగర కార్యదర్శి కామ్రేడ్ సుంచు జగదీశ్వర్ పిలుపునిచ్చారు.మంగళవారం వరంగల్ అండర్ బ్రిడ్జి వద్ద గల పార్టీ కార్యాలయంలో ఓంకార్ వర్ధంతి సభ కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సూర్యపేట జిల్లా ఆత్మకూరు ఎస్ మండలం ఏపూరి గ్రామంలో జన్మించిన ఓంకార్ 14వ ఏళ్ల వయసులోనే భూస్వాములు, నాటి నైజములకు వ్యతిరేకంగా దోపిడి, వెట్టిచాకిరి,బానిసత్వం, మహిళలపై సాగుతున్న దారుణాలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించారు. అటవీ భూములను 50 వేల ఎకరాలు మరియు భూస్వాముల భూములు పేదలకు పంచి దున్నేవాడికే భూమి కావాలని పోరాడిన మహా నాయకుడు కామ్రేడ్ ఓంకార్ అని కొనియాడారు. వారు చనిపోయి 16 సంవత్సరాల అవుతున్న సందర్భంగా అక్టోబర్ 17న నర్సంపేట తాలూకా మచ్చాపురం లో నూట ఇరవై ఐదు అడుగుల స్థూపం వద్ద సభ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సభకు ప్రజలు,ప్రజాతంత్ర వాదులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఐతం నాగేష్,మాలి ప్రభాకర్, అప్పనపురి నర్సయ్య, నలివెల రవి, రాయినేని ఐలయ్య, జటబోయిన నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## బోలేరో– ఆటో ఢీ ఒకరికి గాయాలు





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలంలోని మోత్కూర్ – రాయిగిరి ప్రధాన రహదారిపై రాయిపల్లి గ్రామ మూలమలుపు వద్ద బోలేరో – ఆటో ఢీ ఒకరికి తీవ్ర గాయాలు గాయపడిన వారిని ఆసుపత్రికి తరలింపు.పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది.

## టిడిపి నుండి బీజేపీ లో చేరికలు



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం రూరల్ :** మండలం పెద్దతండ గ్రామం నుండి బిజెపి గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి భాన్య నాయక్ ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు సమక్షంలో టిడిపి నుండి చిన్న సైదులు, శంకర్, వాసు, గోపీచంద్, అన్వేష్, వెంకటేష్, శేఖర్, సైదులు, రాము, తదితరులు బిజెపిలో చేరినారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ ఈ దేశం కోసం చేస్తున్నటువంటి సేవలు అలాగే పేద ప్రజల కోసం తీసుకొస్తున్నటువంటి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై ఈ రోజు బీజేపీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోద్ రావు క్యాంప్ కార్యాలయంలో వినోద్ రావు సమక్షంలో బీజేపీ లో చేరడం చాలా సంతోషంగా ఉందని తెలియ జేశారు.ఈ సందర్భంగా పార్టీలో చేరిన కార్యకర్తలను ఉద్దేశించి వినోద్ రావు మాట్లాడుతూ బీజేపీ లో చేరడం చాలా సంతోషమని బీజేపీ కుటుంబంలోకి స్వాగతం పలుకుతూ ఖమ్మం రూరల్ మండలంలో బీజేపీ సభ్యత్వాలను మునుపెన్నడూ లేని విధంగా చేయాలని, బీజేపీ ని ఒక శక్తిగా ఎదిగేలా చేయాలని, బీజేపీ, మోడీ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని, కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకోసం ఏర్పాటు చేసిన సంక్షేమ ఫలాలు అట్టడుగు స్థాయి కి చేరేలా కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు.

తరంగాలు Tharangalu Daily News Paper

## ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్లకు దసరా శుభాకాంక్షలు తెలిపిన మల్లెల ఫౌండేషన్ చైర్మన్



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్యని బీర్ల ఫౌండేషన్ చైర్మన్ బీర్ల అనితని మంగళవారం రోజు హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి జమ్మి ఆకు పెట్టి దసరా శుభాకాంక్షలు తెలిపిన మల్లెల ఫౌండేషన్ చైర్మన్ ఆలేరు పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి 12వ వార్డు కంటెస్టెడ్ కౌన్సిలర్ మల్లెల శ్రీకాంత్ వారి కుటుంబ సభ్యులు.

## మంత్రి పోన్నంకి ఎమ్మెల్యే కోమటిరెడ్డికి దసరా పండుగ శుభాకాంక్షలు

**-తెలిపిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ** తెలంగాణ రాష్ట్ర రవాణా,బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని,మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.ఈ సందర్భంగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహస్వామి వారి ప్రసాదం అందజేశారు.ఆలేరు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులపై చర్చించారు.

# గ్రామీణ సహకార క్రెడిట్ సంస్థల పనితీరు,పురోగతిపై సమీక్షా సమావేశం...





**-పాల్గొన్న టేస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు...**



**తరంగాలు ప్రతినిధి/ హైదరాబాద్:** హైదరాబాద్ నాబార్డ్ ప్రధాన కార్యాలయంలో గ్రామీణ సహకార క్రెడిట్ సంస్థల పనితీరు మరియు పురోగతిపై నిర్వహించిన మొదటి ఉన్నత స్థాయి (హెచ్ ఎల్ సి) సమావేశానికి వ్యవసాయ సహకార శాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎం రఘునందన్ రావు (ఐఏఎస్ )తో కలిసి తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నెని రవీందర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు గ్రామీణ సహకార సంస్థల పనితీరుపై,టెస్కాబ్, నాబార్డ్ ,పాక్స్ ల పని తీరుపై, డిసిసిబి బ్యాంక్ ల అభివృద్ధి ప్రణాళికలపై,వడ్డీ లేని రుణాలు,రైతుల అదార్ వాలిడేషన్,రైతు రుణ మాఫీ 2024 పై సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో టేస్కాబ్ ఎండీ గోపి (ఐఏఎస్ ),నాబార్డ్ సీజీఏం ఉదయ్ భాస్కర్,టేస్కాబ్ సీజీఏం జ్యోతి, ఆర్బీఐ జీఏం రుచి ఎ ఎస్ హనుమంకర్,నాబార్డ్ జీఏం గణపతి,టేస్కాబ్ జీఏం సురేఖ,నాబార్డ్ అడిషనల్ ఆర్సీఎస్ శ్రీనివాస్ రావు,నాబార్డ్ డిజిఏం శ్రీనివాసులు, టేస్కాబ్ డిజిఏం అన్నపూర్ణ వివిధ జిల్లాల డిసిసిబి సిఈఓ లు,అధికారులు పాల్గొన్నారు.

# ధరల పెరుగుదలకు నిరసనగా..

**-17 నుంచి నిరసన కార్యక్రమాలు**

**-మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మిర్యాలగూడ నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 17 నుంచి సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో మిర్యాలగూడ నియోజకవర్గ స్థాయి ముఖ్యుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి నిత్యవసర వస్తువుల ధరలను వ్యతిరేకంగా పెంచుతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం మోపుతుందని ఆరోపించారు. ఒకపక్క నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల మరోపక్క ప్రజలపై పన్నులు వేస్తూ పేద ప్రజలపై మోయలేని ఆర్థిక భారం మోపుతున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా, రైతన్న, కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని వాటిని నివసిస్తూ పట్టణ, మండల,జిల్లా కేంద్రాలలో నిరసనలు తెలపనున్నట్లు తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా జరిగే ఉద్యమాలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు. ప్రజలకు విద్యా వైద్యం అందుబాటు లేకుండా పోయిందని, రోజు రోజుకు నిరుద్యోగం పెరుగుతుందని, అవినీతికి అంతం లేకుండా ఉందని ఆవేదన వ్యక్తంచేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే పాలన సాగిస్తున్నట్లు ఉందని ధ్వజమెత్తారు. ఒకరిపై మరొకరు ఆరోపణ చేసుకొని కాలయాపన చేసుకుంటున్నారని రాజకీయ విలువలు పూర్తిగా దిగజారిపోయాయని చెప్పారు. పార్టీ ఫిరాయింపులకు ప్రోత్సహిస్తూ ప్రజలను పట్టించుకోవడంలేదని వాటిని నిరసిస్తూ ప్రజా ఉద్యమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. త్వరలో మిర్యాలగూడలో జరగబోయే సిపిఎం పార్టీ జిల్లా మహాసభల సందర్భంగా ఈనెల 21న ఆహ్వాన సంఘం సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు,నూకల జగదీష్ చంద్ర, రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భావండ్ల పాండు, వినోద్ నాయక్, శశిధర్ రెడ్డి, రాగిరెడ్డి మంగారెడ్డి, ఆయూబ్, రేమిడల పరుశురాములు, ఎండి అంజాద్, వరలక్ష్మి, తిరుపతి రామ్మూర్తి,పగిదోజు రామ్మూర్తి, పాపా నాయక్, దయానంద, కోటిరెడ్డి, దేశిరం నాయక్,రామారావు, నాగేశ్వర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు

**-గుండ్రపల్లి ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులతో మొక్క నాటించిన వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య**



**తరంగాలు/నర్సంపేట ఆర్సీ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గుండ్రపల్లి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ జాతీయ అవార్డు గ్రహీత,వన ప్రేమికుడు నల్లగొండ సమ్మయ్య ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మాలతి గమానిల్,జి వి.గిరిధర్ అంగన్వాడి టీచర్ అచ్చాయమ్మ, విద్యార్థులతో వెలుగ పండ్ల మొక్క నాటడం జరిగింది. ఈ సందర్భంగా వన ప్రేమికుడు సమ్మయ్య మాట్లాడుతూ మానవ మనగడకు చెట్లే మూలాధారం అన్నారు.పర్యావరణ పరిరక్షణకు విద్యార్థుల జన్మదినం సందర్భంగా వారిచే ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు స్కూల్లో గాని లేదా వారి ఇంట్లో గాని మంచి వాతావరణం అందించడానికి మొక్కలు నాటించి పెంచాలన్నారు.అదేవిధంగా జీవితాంతం దేశ ప్రతిష్ట కోసం తపించిన దేశభక్తుడు భారత మాజీ రాష్ట్రపతి,భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులర్పించారు.

# 67 వ వార్షికోత్సవాలను జయప్రదం చేయండి

**-కరపత్రాల ఆవిష్కరణ**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** ఈరన్న 18న హైదరాబాదులో జరిగే కల్లుగీత కార్మిక సంఘం 67వ వార్షికోత్సవాలను జయప్రదం చేయాలని కలిగిత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు కోరారు. మంగళవారం మండలంలోని తక్కెలపాడు గ్రామంలో ఆ సంఘం కరపత్రాలను ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం ఏర్పడి 67 సంవత్సరాలు అవుతుందని ఇప్పటివరకు చేసిన ఉద్యమాలు సాధించిన ఫలితాలను గుర్తు చేసుకుంటూ వార్షికోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వృత్తిలో ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని, సేఫ్టీ మేకులు పూర్తి చేసే వారందరికీ ఉచితంగా ఇవ్వాలన్నారు. సభ్యులందరికీ ద్విచక్ర వాహనాలు ఇవ్వాలన్నారు గీతన్న బీమా పథకం అమలు చేసి సహజ మరణాలు కూడా వర్తుపచేయాలన్నారు. నీరా కేఫ్ టూరిజం శాఖ నుండి తొలగించి టాడి కార్పొరేషన్కు అప్పగించాలన్నారు ప్రతి జిల్లాలో నీరా తాటి ఈత ఉత్పత్తుల కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ప్రమాదానికి గురై చనిపోయిన వారి కుటుంబాలకు శాశ్వత వికలాంగులకు 10 లక్షలు, తాత్కాలిక వికలాంగులకు లక్ష రూపాయల ఎక్స్గ్రేషియా నెల రోజుల్లోపు ఇవ్వాలన్నారు. మెడికల్ బోర్డు విధానం తొలగించి వృత్తిలో ఎక్కడ ప్రమాదం జరిగిన వర్తింపచేయాలన్నారు. వీటితో పటు అనేక డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలన్నారు. వార్షికోత్సవాలను కలుగీత కార్మికుల అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు చౌగాని వెంకన్న, గుండు నాగయ్య గబ్బిల సోమయ్య, నరసింగుల సోమయ్య, జి. శ్రీనివాస్, అంతయ్య, భాస్కర్, బ్రహ్మాచారి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



**తరంగాలు/ప్రతినిధి, కేసముద్రం:** మండలంలోని శ్రీ వివేకవర్ధిని హైస్కూల్ లో మంగళవారం మాజీ భారత రాష్ట్రపతి ఏ.పీ.జే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ కలాం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం యాకాంతం గౌడ్ మాట్లాడుతూ భారత క్షిపణి పితామహుడు,మానవతావాది,మిస్సైల్ మాన్,భారతరత్న ఇలా ఎన్నో అవార్డులు తీసుకున్న వ్యక్తి అబ్దుల్ కలాం అన్నారు.సాధారణ కుటుంబంలో జన్మించి అత్యున్నత రాష్ట్రపతి పదవిని అధిరోహించిన గొప్ప వ్యక్తి కలాం అన్నారు.కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని యువతకు గొప్ప సందేశాన్ని ఇచ్చారన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# వీధి కుక్కల నుండి
# మా పిల్లల్ని కాపాడేది ఎవరు...?







- తొర్రూర్ మున్సిపాలిటీ అంబేద్కర్ నగర్ లో వీధి కుక్కల దాడిలో ఆరుగురికి తీవ్ర గాయాలు
- మూడు నాలుగు సంవత్సరాల పిల్లలపై దాడి చేసిన వీధి కుక్కలు
- తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో వసతులు నీళ్లు మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలింపు
- తొర్రూర్ గవర్నమెంట్ ఆసుపత్రిలో మూడు గంటలు దాటితే అందని వైద్యం
- కుక్క కాటుకు సంబంధించిన టీకాలు ఎక్కడ ఉంటాయో తెలియని వైద్య అధికారులు...?
- జిల్లా కేంద్రంలో కూడా టీకాలు లేకపోవడం ఆశ్చర్యం






**తరంగాలు న్యూస్ తొర్రూర్..**
మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో వీధి కుక్కల స్వైర వీర విహారంగా తిరుగుతున్నాయి. తొర్రూరు పట్టణ కేంద్రంలోని వివిధ వార్డులలో కుక్కల బెడద రోజురోజుకు విపరీతంగా పెరుగుతుందని అదే క్రమంలో మంగళవారం రోజున తొర్రూర్ పట్టణానికి చెందిన ఆరుగురు బాలురకు తీవ్ర గాయాలయ్యాయి. దీంతో బాధితులు ఆందోళనకు గురవుతున్నారు. రాత్రి సమయాలలో వీధులలో వీధి కుక్కలు పూర్తి స్థాయిలో రక్షించాలని ప్రజలు కోరుకుంటున్నారు. వీధి కుక్కలు తీవ్రంగా గాయపరచాయని . ఇంటి నుండి పిల్లలు మహిళలు వృద్ధులు బయటకు రావడానికి భయాందోళనకు గురవుతున్నారు.రాష్ట్రంలో అనేక చోట్ల కుక్కలు వీధిలో నడుస్తున్న వారిపై కుక్కలు దాడులు జరుగుతున్న గాని ఇంత నిర్లక్ష్య ధోరణి వహించడం సరేంది కాదని ప్రజలు తెలిపారు. తొర్రూర్ మున్సిపాలిటీ కేంద్రంలో వివిధ వార్డులలో కుక్కలు వీరవిహారం చేస్తున్నాయని స్థానిక ఉన్నతాధికారులకు పలుమార్లు తెలియజేసిన వారు స్పందించడం లేదని వివిధ వార్డులలోనే ప్రజలు తెలిపారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి కుక్కల బెడద నుండి తొర్రూర్ మున్సిపాలిటీ ప్రజలను కాపాడాలని వారు కోరారు. ఇంటి నుండి వివిధ పనులకు బయటికి రావడానికి తొర్రూర్ మున్సిపాలిలో ని వివిధ వార్డులోని ప్రజలు భయాందోళనకు గురి అవుతున్నారని తెలియజేశారు. వీధి కుక్కల సమస్యలను పరిష్కరించాలని ప్రజలు కోరారు.. తొర్రూర్ డివిజన్ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రిలో అరకొర వసతులతో వైద్యం అందిస్తూ ఉన్న వైద్యశాఖ తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రికి చుట్టూ ఆరు ఏడు మండలాల నుండి ఆరోగ్య నిత్య పలు సమస్యలతో వస్తున్న ప్రజలకు పూర్తిస్థాయిలో వైద్యం ఇక్కడ అందడం లేదు తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రిలో మూడు గంటల తర్వాత వైద్యులు అందుబాటులో లేకపోవడం చర్చనీ అంశంగా మారినది. తొర్రూర్ ఆరవ వార్డు అంబేద్కర్ నగర్ కు చెందిన రుద్రదీప్(4), హర్షిత్(3),అనిల్ (33),చరిస్మా (3),ఫాయిదా (3)తొర్రూర్ అంబేద్కర్ నగర్ లో కుక్క కాటుకు గురైన వ్యక్తులు వీరిని చికిత్స కోసం తొర్రూర్ లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా సరైన టీకాలు లేక వీరిని మహబూబాబాద్ జిల్లా ఏరియా ఆసుపత్రికి తరలించారు. కుక్క కాటుకు గురి అయిన వారిని తొర్రూర్ ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ జ్వలిత టీకాల కోసం వారిని మహబూబాబాద్ ఏరియా హాస్పిటల్ కి తరలించడం జరిగినది. ఇట్టి విషయంపై మహబూబాబాద్ జిల్లా డిఎంహెచ్వో గుండాల మురళీధర్ ను చరవాణి ద్వారా వివరణ కోరగా కుక్కకాటుకు సంబంధించిన టీకాలు మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండవచ్చు ఉండకపోవచ్చు అని వారిని వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు తీసుకెళ్లాలని వారు తెలిపారు. కుక్క కాటుకు గురు అయిన వ్యక్తులకు సరైన ప్రభుత్వ వైద్యం ఎక్కడ అందుతుందో తెలియని తొర్రూర్ ప్రభుత్వవైద్య అధికారులు,మరియు డి ఎం హెచ్ ఓ జిల్లా వైద్య అధికారి చెప్పిన సమాధానాలతో మహబూబాద్ జిల్లాలోనే సరైన వైద్యం అందించలేకపోతున్నారని అర్థమవుతుంది. ఇట్టి విషయంపై వైద్యశాఖ మంత్రి స్పందించి మహబూబాబాద్,తొర్రూర్ ఏరియా ఆసుపత్రిలో అరకుర వైద్యం అందిస్తున్న డాక్టర్లపై చర్యలు తీసుకొని బాధితులకు ఇక్కడ ప్రజలకు సరైన వైద్యం అందించాలని ప్రజలు కోరుతున్నారు.



# ఓంకార్ వర్ధంతి సభను విజయవంతం చేయాలి



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
కేసముద్రం మండలం స్థానిక వ్యవసాయ మార్కెట్ యార్డులో ఎం సి పి ఐ యు వ్యవస్థాపక నేత మాజీ శాసనసభ్యులు,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు మద్ది కాయల ఓంకార్ వర్ధంతి కార్యక్రమం 17- 10- 2024 న మచ్చాపూర్ లో ఓంకార్ 125 అడుగుల స్తూపం వద్ద ప్రారంభ సభ ఉంటుందని దీని విజయవంతం చేయాలని ఎం సి పి ఐ యు, ఏఐసీటియు ఆధ్వర్యంలో కరపత్రాన్ని ఆవిష్కరించడం జరిగింది.ఈ సందర్భంగా ఎంసీపీఐ యు పార్టీ జిల్లా కార్యదర్శి కంచ వెంకన్న మాట్లాడుతూ ఓంకార్ తన 14 సంవత్సరాల కాలంలోనే గ్రామంలో భూస్వాములు నాటి నైజాం పరిపాలనలో కాసిం రాజ్వి సేనలు కొనసాగిస్తున్న దోపిడీ వెట్టి చాకిరి బానిసత్వానికి,మహిళలపై సాగిస్తున్న దారుణ ఆకృత్యాలకు వ్యతిరేకంగా పోరాడారని అన్నారు.ఆంధ్ర మహాసభలో చేరి గేరిల్లా శిక్షణ పొంది దళ సభ్యుడిగా,ఏరియా దళ కమాండర్ గా,నైజాం రజాకారు భూస్వామ్య శక్తుల ఆగడాలపై మడమతిప్పని పోరాటం కొనసాగించారన్నారు.ఆ పోరాటంలో భూస్వాముల భూములను పేద ప్రజలకు పంచడంలో ప్రముఖ పాత్ర పోషించారన్నారు.అదేవిధంగా బడుగు,బలహీన పీడిత ప్రజల గొంతుక అయినందుకు ప్రజలే ఓంకార్ ని అసెంబ్లీ టైగర్ అని సంబోధించారని ఆయన తెలిపారు.కేంద్రంలోని బిజెపి అనుసరిస్తున్న మనువాద విధానాలకు,సెక్యులర్ ముసుగులో ఉన్న కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా,కార్పొరేట్ పెట్టుబడిదారీ ఆర్థిక విధానాలను కొనసాగిస్తున్న దోపిడి పాలకవర్గాల పాలనలో సమస్త హక్కులు కోల్పోతున్న శ్రామిక వర్గ ఐక్య పోరాటాల బలోపేతానికి మార్క్సిజమే మార్గ దిశ గా రాజకీయ ఆర్థిక సామాజిక సమానత్వాన్ని బహుజనులకు రాజ్యాధికారాన్ని కాంక్షిస్తూ అమరజీవి మద్ది కాయల ఓంకార్ 16 వ వర్ధంతి కార్యక్రమాన్ని 17 నుండి 31 వరకు ప్రస్తుత రాజకీయాలు మార్క్సిజం-అంబేద్కర్ ఆలోచన విధానం అనే అంశంపై జరుపుతున్న కార్యక్రమాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఎం సి పి ఐ యు నాయకులు ధరావత్ రమేష్,సీతారాములు,ఏఐసీటియు నాయకులు వేల్పుల వెంకన్న,ధరావత్ వీరన్న,కర్ణాకర్,పుల్లయ్య,వెంకన్న,ఈసు తదితరులు పాల్గొన్నారు.

# పనికరలో ఏకగ్రీవంగా ఇందిరమ్మ కమిటీ



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నెక్కొండ మండలం పనికర గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద పేదలకు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సహాయం అందించే ప్రక్రియలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలని నిర్ణయించిన విషయం తెలిసిందే.మంగళవారం నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి, టిపిసిసి అధ్యక్షులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బక్కి అశోక్ ఆదేశాల మేరకు పనికర గ్రామంలో అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు,ప్రధాన కార్యదర్శి, సీనియర్ నాయకులు,కార్యకర్తల ఆధ్వర్యంలో ఇందిరమ్మ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.ఇందిరమ్మ కమిటీలో కోల లావణ్య,చెరుకు సునీత, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, మెండే రమేష్,వరంగంటి అనిల్ ను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**
మండలలోని కునూరు గ్రామంలో ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు ఎండి పర్వేజ్ పాఠశాల ప్రాంగణంలోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ద ఇండియా గా పేరుపొందిన అబ్దుల్ కలాం జీవితం అందరికీ ఆదర్శప్రాయమైనదని చెప్పారు కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని చెప్పిన గొప్ప మహనీయుడు అని వారిని కొనియాడారు పేపర్ బాయ్ గా మొదలుపెట్టిన తన జీవితం రాష్ట్రపతిగా ముగించారని ఎన్నో ఆటుపోటులు కలిమి లేమిడులు అనుభవించారని విద్యార్థులకు దిక్సూచిగా ఎప్పటికీ నిలిచిపోతారని అబ్దుల్ కలాం గొప్పతనాన్ని వారి ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు.ఈ సమావేశంలో ఉపాధ్యాయ బృందం మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొని అబ్దుల్ కలాం జీవిత విశేషాలను గుర్తు చేసుకుంటూ ఉపన్యసించారు.

# దివంగత నరేష్ రెడ్డి కి ఘన నివాళి







**-ఎంపీ వద్దిరాజు, శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా,మాజీ మంత్రులు తన్నీరు,ఎర్రబెల్లి,సత్యవతి,రెడ్యాల**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్, మాజీ మంత్రులు తన్నీరు హరీష్ రావు, ఎర్రబెల్లి దయాకరరావు, సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్ తదితర ప్రముఖులతో కలిసి దివంగత నేత నూకల నరేష్ రెడ్డికి ఘనంగా నివాళులర్పించారు. అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన నరేష్ రెడ్డి దశదిన కర్మకాండ మంగళవారం స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా,మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ రవిచంద్ర శాసనమండలి డిప్యూటీ చైర్మన్ ప్రకాష్, మాజీ మంత్రులు హరీష్ రావు, దయాకరరావు సత్యవతి రాథోడ్,రెడ్యానాయక్,మాజీ ఎంపీ మాలోతు కవిత తదితర ప్రముఖులతో పాటు నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.నరేష్ రెడ్డి కుమారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించారు,



పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.మాజీ ఎమ్మెల్యేలు శంకర్ నాయక్,పెద్ది సుదర్శన్ రెడ్డి,రసమయి బాలకిషన్,మాజీ ఎమ్మెల్సీ ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు రావుల శ్రీధర్ రెడ్డి,అంగోతు బింధు తదితరులు నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలుజల్లి నివాళులర్పించారు.

## నిజాయితీతో ప్రజలకు సేవాలందించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**




**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీతో సేవాలందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ స్టేషన్ అధికారులు,సిబ్బందికి సూచించారు.వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం దామెర పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో భాగంగా పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాలు, సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో వున్న తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్, స్థిరస్తి చోరీలు,ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులను తడువుగా తనిఖీ చేశారు.అదేవిధంగా పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పోలీస్ కమిషనర్ తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని,ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని,నిజాయితీతో పనిచేస్తూ ప్రజలకు సేవలందించాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో నిరంతర ముందస్తూ సమాచారాన్ని సేకరించడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలన్నారు.కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు స్వాంతన చేకూర్చాలని, పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ,వారి ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులు, సిబ్బందికి సూచించారు.అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్,పరకాల ఏసీపీ కిషోర్ కుమార్ ,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ కుమార్ , ఎస్.ఐ, అశోక్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**-ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాల ఆధ్వర్యంలో శాంతియుత ర్యాలీ**







**తరంగాలు/ఆలేరు ఆర్సీ :**
ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల నిరవధిక బంద్ ప్రారంభమైన రెండువ రోజు మంగళవారం నాడు శాంతియుత ర్యాలీని భువనగిరి డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యం నిర్వహించారు. ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం రాష్ట్రంలోని ప్రైవేట్ డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాలు నిరవధిక బంద్ ప్రారంభించాయి. ఇందులో భాగంగా 15-10-2024 మంగళవారం రోజున శాంతియుత ర్యాలీని తెలంగాణ ప్రైవేట్ డిగ్రీ పీజీ మేనేజ్మెంట్ అసోసియేషన్ మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధి ఫైనాన్స్ సెక్రటరీ దరిపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మరియు భువనగిరిలోని అన్ని డిగ్రీ కళాశాలల ఆధ్వర్యంలో నిరసన శాంతియుత ర్యాలీ నిర్వహించారు. యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీలు ధర్నాలు గత మూడు సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్ షిప్ లను తెలంగాణ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి విడుదల చేయకపోవడంతో లెక్చరర్స్ వేతనాలు కళాశాలల భవనం అద్దె, పవర్ బిల్, ప్రాపర్టీస్ టాక్స్ మరియు ఇతర ఖర్చుల వల్ల కళాశాలల నిర్వహణ భారంగా మారడం వల్ల నిర్వహిస్తున్న నిరవధిక కళాశాలల బంద్ లో భాగంగా రెండవ రోజు వివిధ కళాశాల యాజమాన్యం అధ్యాపక బృందం మరియు విద్యార్థినీ విద్యార్థులు మంగళవారం రోజున భువనగిరి పట్టణంలో ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రియంబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయక పోవడంతో తెలంగాణ రాష్ట్ర డిగ్రీ పీజీ కళాశాలల యాజమాన్యాల అసోసియేషన్ పిలుపుమేరకు 14-10-2024 రోజు నుండి నిరవధిక బంద్ పాటించామని ఫీజు రీయంబర్స్మెంట్ అందక ఇప్పటికే గ్రామీణ ప్రాంతంలో కళాశాలలు మూతపడ్డాయని అన్నారు. బకాయిలు విడుదల చేసే వరకు బంద్ పాటిస్తామని వారు వెల్లడించారు. చిక్క ప్రభాకర్ మాట్లాడుతూ ఫీజు రియంబర్స్మెంట్ చెల్లించినట్లయితే కళాశాలలు పునః ప్రారంభించేది లేదని అన్నారు. జాగృతి డిగ్రీ కళాశాల వైస్ ప్రిన్సిపల్ మణిపాల్ రెడ్డి మాట్లాడుతూ తమకు ప్రభుత్వం తరపున రావాల్సిన పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలని లేనియెడల ఈ బంద్ ను ఇలాగే కొనసాగిస్తామని తెలియజేశారు.ఈ ర్యాలీలో శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్, వైస్ ప్రిన్సిపల్ వీరయ్య, శ్రీ నవభారత్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ప్రిన్సిపల్ చిక్క ప్రభాకర్, అధ్యాపకులు, విద్యార్థులు, జాగృతి డిగ్రీ అండ్ పీజీ కళాశాల నుండి వైస్ ప్రిన్సిపాల్ మణిపాల్ రెడ్డి, నవీన్, కర్తల శ్రీనివాస్, అధ్యాపకులు, విద్యార్థులు స్టాండ్ ఫోర్డ్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఎండి జహంగీర్ మరియు భువనగిరి ప్రైవేట్ జూనియర్ కళాశాలల నుండి ఈ ర్యాలీకి మద్దతు తెలిపారు. వీరిలో ప్రైవేట్ జూనియర్ కళాశాలల రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సింగనబోయిన మల్లేశం, శ్రీ వాగ్దేవి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ కొలను శ్రావణ్ రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు, విజ్ఞాన్ ఒకేషనల్ జూనియర్ కళాశాల వైస్ ప్రిన్సిపల్ నరసింహ నల్లమసరాజు, నరేందర్, శ్రీ చైతన్య జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆంబోజు మల్లేష్, టైమ్స్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, మోను, ఎస్ ఎస్ ఆర్ ఒకేషనల్ జూనియర్ కళాశాల అధ్యాపకులు విద్యార్థులు, కృషి ఐటిఐ ప్రిన్సిపల్ నామోజు రమేష్, వైస్ ప్రిన్సిపల్ శ్యాం కుమార్ మరియు విద్యార్థులతో పాటు వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ పాలిటెక్నిక్, ఇంజనీరింగ్,ఫార్మసీ, ఎంబీఏ, ఎంసీఏ కళాశాలల నుండి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ ప్రైవేటు డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు నిర్వహించిన ర్యాలీకి సంఘీభావం తెలియజేశారు. మరియు స్కాలర్షిప్ ఫీజు రీయంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్స్ విడుదల చేయాలని ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలలు నిర్వహించిన ర్యాలీకి మద్దతుగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియా రాజు అధ్యక్షులు శివ రాహుల్ కార్తీక్ తోపాటు ఈ ర్యాలీకి మద్దతుగా ఆరేపల్లి రాము టిఎన్ఎస్ఎఫ్ పార్లమెంట్ ప్రెసిడెంట్ , భువనగిరి టిడిపి జనరల్ సెక్రెటరీ సైదులు , టిడిపి యూత్ డిస్టిక్ ప్రెసిడెంట్ ధనుంజయ్ గౌడ్, మాటూరి శ్రీను బీసీ స్టేట్ జనరల్ సెక్రెటరీ మరియు విద్యార్థిని విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# దసరా రోజు ప్రజలతో మమేకమైన ప్రజల సేవకుడు

**-ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
పండుగ రోజు ఎవరైనా కుటుంబంతో సంతోషంగా వుండాలని ఎవరైనా కోరుకుంటారు అలా కాకుండా ఆలేరు అభివృద్ధి ప్రధాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిలకడ లేకుండా పండుగ ఉన్నను నియోజకవర్గంలో ప్రజలను కలవడం గర్వించదగ్గ విషయం. ప్రభుత్వ విప్ ఐలయ్య పండుగ రోజు కూడా ప్రజల్లో ఉండటం ప్రజలతోని మమేకమై కలిసిపోవడం ఈ నియోజకవర్గం ప్రజలు చేసుకున్న పుణ్యం. కొంతమంది ఎమ్మెల్యేలు పండగ రోజు తమ ఫ్యామిలీతో ఉండటం చూసాం కానీ ఆలేరు ఎమ్మెల్యే పండగ రోజు కూడా ప్రజా కార్యక్రమం ఉంది అన్న అనగానే వెంటనే స్పందించి దసరా రోజు ఆత్మకూరు(ఎం) మండలంలోని పల్లెపహాడు గ్రామంలో ఊరంతా కలియ తిరిగి ప్రజల పరిస్థితి తెలుసుకొని ఊరు డెవలప్ మెంట్ విషయంలో నా పాత్ర ఉంటదని ప్రజలకు హామీ ఇచ్చారు. అంతేకాకుండా తన ఇంటి దగ్గరికి వచ్చిన ప్రజలను రాత్రి అనక పగలనకా ఓపికతో వారి మంచి చెడలు తెలుసుకుంటూ ఒక్కొక్కరిని పలకరిస్తూ ఆలింగనం చేసుకొని కలుస్తున్న తీరు అమోగం అంతేకాక తెలంగాణలో ఆనవాయితీగా వస్తున్న అలయ్ బలయ్ కార్యక్రమాన్ని కూడా నిర్వహించి పెద్ద చిన్న అనే తారతమ్యం లేకుండా ప్రతి కార్యకర్త దగ్గరికి పోయి బంగారమని పిలవబడే జమ్మి పత్రిని ప్రతి ఒక్కరికి పెట్టి పెద్దలైతే ఆశీర్వాదం తీసుకొని చిన్నలైతే ఆశీర్వదించి ఆలేరు నియోజక వర్గం బాగుండాలని శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని కోరుకున్న మన ఎమ్మెల్యే ఐలయ్య. ఇలాంటి ప్రజాసేవకుడు లభించటం ప్రజల అదృష్టం. ఆలేరు నియోజకవర్గానికి లభించిన ఈ ప్రజాసేవకుడు ప్రజలకు సేవచేయడం కోసం ఉన్నత పదవులను మరెన్నో అధిరోహించాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని ఆలేరు నియోజకవర్గం ప్రజల తరపున కోరుకుంటున్నానని ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెసు పార్టీ ఓబీసీ సెల్ మండల అధ్యక్షుడు బత్తిని ఉప్పలయ్య గౌడ్ పత్రికలవారికీ తెలిపారు.

## ఘనంగా బిట్ల మనోహర్ జన్మదిన వేడుకలు



**తరంగాలు/ నర్సంపేట ఆర్సీ :**
నర్సంపేట పట్టణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి బిట్ల మనోహర్ జన్మదిన వేడుకలు యూత్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బిట్ల మనోహర్ తో కేక్ కటింగ్ చేయించి, యూత్ కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు కోల చరణ్ గౌడ్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి తుమ్మలపెల్లి సందీప్,నర్సంపేట నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ములుకల మనీష్,నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్కే షఫిక్,5వ వార్డు ప్రధాన కార్యదర్శి కొప్పు అశోక్, నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు ఎండీ సల్మాన్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ గద్ద అఖిల్, సంగెపు తేజ,మచ్చకంటి మనోజ్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# 1000 పేద కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేసిన సఖీ జాతీయ మహిళా మండలి

**-నేషనల్ ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
సఖి జాతీయ మహిళా మండలి 1000 నిరుపేద కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేసినదని, వెయ్యి కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేయడం చాలా సంతోషంగా ఉన్నదని ఫౌండర్ అండ్ ఛైర్మెన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.సఖీ కుటుంబంలో ప్రతి నెల 10 నిరుపేదలను గుర్తించి వారికి అన్ని రకాల సౌకర్యాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించడం జరిగినది.అదేవిధంగా సఖీ జాతీయ మహిళా మండలి తరఫున వారానికి 10 కుటుంబాల చొప్పున నెలకు 40 కుటుంబాలకు సేవా కార్యక్రమాలు చేయాలని సఖీ జాతీయ మహిళా మండలి నిర్ణయించడం జరిగినది సేవా కార్యక్రమాలు,గ్రామాల నుండి, మండలాల నుండి,జిల్లాల నుండి,రాష్ట్రాల వరకు వ్యాప్తి చెందాలని దానికి ప్రణాళిక రచించామని నరాల సత్యనారాయణ తెలియజేశారు.సఖి జాతీయ మహిళా మండలి త్వరలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ గవర్నర్లను కలిసి సేవా కార్యక్రమాలు గూర్చి వివరించాలని సమావేశంలో నిర్ణయించడం జరిగింది.సేవా కార్యక్రమాలు మారుమూల గ్రామాల నుంచి,మండలాల నుంచి,జిల్లాల నుంచి రాష్ట్రాల వరకు సేవా కార్యక్రమాలు విస్తరింప చేస్తామని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నేషనల్ కోఆర్డినేటర్ దిరిశాల ఉమా, నేషనల్ ట్రెజరర్ రాయల సంధ్య, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనికా గౌరీ,నేషనల్ కో- కన్వీనర్ గంగుల శ్రీదేవి, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్ గెల్ల కృష్ణవేణి, నేషనల్ జాయింట్ సెక్రటరీ సిహెచ్ నాగమణి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ దుగ్గిరాల కోటేశ్వరి, నేషనల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ రణబోతు ఉమా,నేషనల్ జాయింట్ సెక్రటరీ మహేశ్వర పు మాధవి, నేషనల్ జాయింట్ సెక్రటరీ ఊటుకూరి సింధు,నేషనల్ కమిటీ మెంబర్ కేశవపట్నం రాజ్యలక్ష్మి, సుబ్బ కోటి రేణుక ,కల్వకుంట్ల శాంతి ,స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ మబ ల్లెం స్వరూప,సుభకోటి సరోజిని,ఎస్ నాగమణి, ఎం లీలావతి, నేషనల్ జాయింట్ సెక్రటరీ సున్నం దీప్తి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట



**తరంగాలుప్రతినిధిజఫర్గడ్ :**
మండల కేంద్రంలోని ఆకేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాకు రెవెన్యూ,పోలీస్ అధికారులు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు. స్థానిక డిటి కాసిం నాయక్,ఎస్సై బి రామ్ చరణ్ కలిసి వాగు వద్దకు జెసిబి తో ఆకేరు వాగు కు వెళ్లే మార్గంలో ఇసుక ట్రాక్టర్లు రాకుండా గుంతలు తవ్వించారు. దీంతో ఇసుక అక్రమ రవాణాకు తాత్కాలికంగా అడ్డు కట్ట పడిందని అధికారులు చెప్పారు. ఆకేరు వాగు నుంచి ఏ మార్గంలోనైనా అక్రమంగా ఇసుక రవాణా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని రెవెన్యూ మరియు పోలీస్ అధికారులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రెవెన్యూ మరియు పోలీస్ అధికారులుపాల్గొన్నారు.

## నమస్కారం,బాగున్నారా,నేను

# మీ జిల్లా కలెక్టర్,ఇబ్బందులు ఏమైనా ఉన్నాయా





**-వ్యాపార పెట్టుబడి కోసం బ్యాంకు ద్వారా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వివిధ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి**

**-ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తాం**

**-సమస్యలు ఉంటే నేరుగా తనను కలెక్టరేట్ లో వచ్చి కలవాలి**

**-నగరంలోని ఫుట్ వేర్ షాప్, ఆటో స్టాండ్ వద్ద ఆగి వివరాలు, సమస్యలు అడిగి తెలుసుకున్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** నమస్కారం, బాగున్నారా,నేను మీ జిల్లా కలెక్టర్ ని,ఎలా నడుస్తున్నది వ్యాపారం,ఇక్కడి నుండి ఎక్కడి వరకు ఆటో నడుపుతారంటూ జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆటో డ్రైవర్ లు,ఫుట్ వేర్ యజమాని వద్దకు వెళ్లి వారితో మాట్లాడి వివరాలు సేకరించారు.ఖమ్మం బస్ స్టాండ్ కు ఆనుకొని షాదీఖాన వెళ్ళే రోడ్డులో ఉన్న ఫుట్ వేర్ షాప్ లోకి కలెక్టర్ మంగళవారం ఆకస్మికంగా వెళ్లి వ్యాపారం ఎలా నడుస్తున్నది, రోజువారీ సంపాదన,కుటుంబ పోషణ, పిల్లల చదువు నేపథ్యం మొదలగు వివరాలను షాప్ యజమాని సయ్యద్ బిలాల్ పాషా తో మాట్లాడి తెలుసుకున్నారు.వ్యాపార నిమిత్తం చెప్పుల స్టాక్ ఎక్కడి నుండి తెస్తారు,దానికి పెట్టుబడి ఎలా వస్తుంది అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు వ్యాపారాలు చేసే వారి కోసం ప్రవేశపెట్టిన పథకాల ద్వారా,అలాగే ముద్ర పథకం ద్వారా తక్కువ వడ్డీతో పెట్టుబడి కోసం రుణాలు పొందవచ్చని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు.తర్వాత బస్టాండ్ సిగ్నల్ ప్రాంతం మూల మీద ఆగి ఉన్న ఆటో స్టాండ్ వద్దకు వెళ్లి ఆటో డ్రైవర్ లతో మాట్లాడారు. ఆటో డ్రైవర్ లు రోజుకు ఎంత సంపాదిస్తున్నారు,కుటుంబ పోషణకు సరిపోతున్నాయా, ఆటో సొంతందా,కిరాయికి తెచ్చుకున్నారా వంటి వివరాలు తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గా మీరే మా వద్దకే వచ్చి మాకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడగడం చాలా సంతోషంగా ఉందని,ఆటో డ్రైవర్ లు తెలిపి, ఖమ్మం నగరంలో 3 వేల వరకు ఆటోలు ఉంటాయని,ఆటో కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని,ఆటో అడ్డాలు పెంచాలని,వసతులు కల్పించాలని ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ ప్రసాద్ జిల్లా కలెక్టర్ ను కోరారు.ఖమ్మం జిల్లాలో పని చేసే మున్సిపల్ కార్మికులు,పంచాయతీ వర్కర్లకు ఇటీవల ఇన్సూరెన్స్ కల్పించామని,ఆటో డ్రైవర్ లు ప్రతి సంవత్సరం ఆర్.టి.ఓ.దగ్గర రెన్యువల్ చేసే సమయంలో కొంత మొత్తం చెల్లించడానికి ముందుకు వస్తే,ఆటో డ్రైవర్లకు కూడా ఇన్సూరెన్స్ కల్పించేందుకు ప్రణాళిక రూపొందిస్తామని,దీనిపై త్వరలో జిల్లా స్థాయి ఆటోల సంఘం అధ్యక్షులు,కార్యదర్శులతో చర్చిస్తామని కలెక్టర్ తెలిపారు.ఆటో అడ్డాల దగ్గర త్రాగునీటి సౌకర్యం కల్పిస్తామని కలెక్టర్ అన్నారు.ఆటో డ్రైవర్ల పిల్లల చదువుల గురించి కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్ లు మా పిల్లలు ప్రభుత్వ పాఠశాలల్లో,గురుకులాల్లో చదువు తున్నారని తెలుపగా,గురుకులాలలో,ప్రభుత్వ బడులలో పిల్లలు ఎలా చదువుతున్నారు,టీచర్లు జవాబుదారీ తనంతో ఉన్నారా,పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు హాజరవుతున్నారా వంటి వివరాలు కలెక్టర్ ఆరా తీశారు. పేరెంట్ టీచర్స్ మీటింగ్ లకు రెగ్యులర్ గా హాజరు కావాలని,ప్రభుత్వ బడులలో ఏదైనా లోపాలు ఉంటే వెంటనే తెలియజేయాలని వాటిని సవరించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు.పిల్లల చదువులపై శ్రద్ధ పెట్టాలని కలెక్టర్ సూచించారు.జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో వైద్యం ఎలా అందుతుంది,ఆటో డ్రైవర్లు వెళ్లినప్పుడు అవసరమైన మందులు ఇచ్చారా వంటి వివరాలను కలెక్టర్ తెలుసుకున్నారు.ఆటో డ్రైవర్ లకు ఏదైనా ఇబ్బందులు ఉంటే తనను కలెక్టరేట్ కు వచ్చి కలవాలని,సమస్యల పరిష్కారానికి వీలైనంతవరకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

# దళితబంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలి

**-దళితబందు యూనిట్ ల స్థితిగతులపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** లబ్ధిదారులు దళిత బంధు యూనిట్లను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్ లోని ప్రజ్ఞ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మంజూరైన దళితబంధు యూనిట్ల స్థితిగతులపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి.శ్రీజ తో కలిసి సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, చింతకాని మండలంలో స్యాచురేషన్ పద్ధతిలో 3 వేలకు పైగా దళిత బంధు యూనిట్ లు మంజూరు చేసుకుని గ్రౌండ్ చేశామని అన్నారు.800 పైగా దళిత బంధు యూనిట్ లకు రెండో విడత యూనిట్ల గ్రౌండింగ్ త్వరలో చేయనున్నట్లు ఆయన అన్నారు. రెండవ విడతలో మంజూరు చేసిన దళిత బంధు యూనిట్ లను ప్రతి 15 రోజులకు ఒకసారి పరిశీలన చేయాలని, దీనికి సంబంధిత అధికారులకు బాధ్యతలు అప్పగించాలని కలెక్టర్ ఆదేశించారు.మొదటి విడతలో మంజూరు చేసిన దళిత బంధు యూనిట్లలో పశు సంవర్ధక శాఖకు సంబంధించి 492,వ్యవసాయ యంత్రాంగం కు సంబంధించి 223,వాహనాలు 430,ఇతర 242 యూనిట్ లు డైవర్ట్ కావడం జరిగిందని,ఇవి ఎక్కడికి డైవర్ట్ అయ్యాయో గమనించాలని, దీనికి గల కారణాలను తెలుసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ ఎస్సి కార్పొరేషన్ ఇడి నవీన్ బాబు,జిల్లా పశుసంవర్ధక అధికారి డా.వేణు మనోహర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వెంకటరమణ, చింతకాని ఎంపిడిఓ రామయ్య,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అబ్దుల్ కలాం 93 వ జయంతి

**-అన్వస్త్రారూపకర్త అబ్దుల్ కలాం**


**-మహనీయుల స్ఫూర్తివేదిక రాష్ట్ర చైర్మన్ రాజారాం ప్రకాష్**



**వనపర్తి తరంగాలు** మంగళవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మహనీయుల స్ఫూర్తి వేదికఆధ్వర్యంలో అంత రిక్ష శాస్త్రవేత్త అబ్దుల్ కలాం 93వ జయంతినీ ఘనంగా నిర్వహించారు. ప్రజావాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ మాట్లాడుతూ భారతీయ అంతరిక్ష శాస్త్ర వేత్త రాజకీయవేత్త మాజీ రాష్ట్రపతి పద్మభూషణ్ పద్మవి భూషణ్ భారతరత్న ఏపీజే అబ్దుల్ కలాం భౌతిక ఏరోస్పేస్ ఇంజనీరింగ్ నాలుగు దశాబ్దాల పాటు శాస్త్రవేత్తగా సైన్స్ అడ్మినిస్ట్రేటర్గా రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ ఇస్రో అంతరిక్ష కార్యక్రమం సైన్స్ అభివృ ద్ధి ప్రయత్నాలు బాలిస్టిక్ మిసైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా గా ప్రసిద్ధి చెందాడని, పోక్రాన్ 2 అనుప పరీక్షలలో అతను కీలకమైన సంస్థాగత సాంకేతిక మరియు అనువర్తన ఆయుధాలు అభివృద్ధి లో ప్రముఖ పాత్ర పోషించిన రాజకీయ శాస్త్రవేత్త ఏపీజే అబ్దుల్ కలాం అని,సక్సెస్ అంటే మీ సంతకం ఆటోగ్రాఫ్ గా మారడమే మన జననం ఓ సాధారణమైనది కావచ్చు కానీ మన మరణం మాత్రం ఒక చరిత్ర సృష్టించేది గా ఉండాలి ,నువ్వు సూర్యుడిలా ప్రకాశించాలి అనుకుంటే ముందు సూర్యుడిలామండటానికి సిద్ధపడాలి కలలు కనండి కలలను సాకారం చేసుకోండి యువతలోదివ్య అగ్ని రగిల్చిన వాడు అబ్దుల్ కలామ్ అని,యువతి, యువకులు విద్యార్థులు బాగా చదువుకొని శాస్త్ర వేత్త లుగా ఎదగాలని ఆకాంక్షించారు పిల్లల్లో పిల్లవాడుగా పెద్దల్లో పెద్దమనిషిగా యువ స్వప్నం స్వాగతించిన సాహసికుడు పల్లె నుంచి పైకి ఎగిరి వచ్చిన ఇప్పుడు నిత్య విద్యార్థి నిరంతర సోదరుడు ఓటమిని గెలుపుగా తీర్చిదిద్దిన పేదల ఆరోగ్యానికి రక్ష ఇచ్చిన శాస్త్రవేత్త మార్మికుడు కనిపించిన బోలా శంకరుడు పనిలోనే విశ్రాంతి వెతుకుతున్న నిత్య శ్రామికుడు రామేశ్వరం నుంచి రాష్ట్రపతి భవన్ దాకా ఎదిగిన శాస్త్ర తపస్వి ఏపీజే అబ్దుల్ కలాం అతడు సామాన్యుడిగా కనిపించే అసమాన్యుడు అనితరసాధ్యుడు గొప్ప శాస్త్రవేత్త గొప్ప నాయకులు గొప్ప ప్రేమికుడు అన్నిటికంటే మించి ఆయన దేశభక్తుడు భారత మాత సేవలో తరించిన నిజమైనభారతీయుడు అబ్దుల్ కలాం విద్య స్వాప్నికుడు కళా ప్రేమికుడు నిరంతర శోధకుడు విశ్వమానవుడు మహా దేశభక్తుడు ముగ్గురమ్మల ముద్దుల తనయుడు శాస్త్ర వేత్త తత్వవేత్త నిప్పులు చిమ్ముతూ నింగికేగే క్షిపణి అతడు ప్రేమ నింపుతూ గుండెను తాకి మనిషి అతడుఒక తరం యువ జనాన్ని నడిపించిన సారథి స్వాప్నికుడు విశ్వమానవుడు నిరంతర బోధకుడు శోధకుడు మన త్యాగాలే రేపటి పిల్లల భవిష్యత్తు అని నమ్మిన శాస్త్రవేత్త అబ్దుల్ కలాంఅన్నారు మహనీయుల ని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు కవి పండితుడు బూరోజు గిరిరాజా చారి గంధం నాగరాజు జిల్లా ఎస్ ఎస్ టి మానిటరింగ్ కమిటీ సభ్యుడు మండ్ల దేవన్న నాయుడు తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రజాగాయకుడు బాలేమియ డిటిఎఫ్ నాయకుడు నరసింహ,విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు పరమేశ్వర చారి, సత్యం చారి రమే చారి శ్రీనివాసచారి ,నాగార్జున చారి.ఎమ్మార్పీఎస్ నాయకుడు శివశంకర్ భవన కార్మిక సంఘం నాయకుడు కురుమయ్య,ఆర్యవైశ్య సంఘం నాయకులు శ్రీనివాస్ శెట్టి మొదలగు వారు పాల్గొన్నారు.

## కేసముద్రం సంతను కైవసం చేసుకున్న మధుకర్ రెడ్డి





**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** మంగళవారం కేసముద్రం విలేజ్ గ్రామపంచాయతీ సంత వేలంపాట జరగగా నెక్కొండ మండలానికి చెందిన రావుల మధుకర్ రెడ్డి కైవసం చేసుకున్నారు. ఐదుగురు ఔత్సాహికులు పాల్గొన్న ఈ వేలం పాటలో 23 వారాలకు గాను 5,75,000 రూపాయలకు రావుల మధుకర్ రెడ్డి పాటలో దక్కించుకున్నాడు. జిల్లా ఇన్చార్జి డిపిఓ కనకదుర్గ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేలంపాటలో ఎంపీ ఓ హరి ప్రసాద్,గ్రామపంచాయతీ కార్యదర్శి రాజు,కారోబార్ రాము మరియు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఎంసి చైర్మన్ ను సన్మానించిన

**మస్జీద్ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ గౌసోద్దీన్**



**తరంగాలు/ పరకాల** పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి ని పరకాల మస్జీద్ కమిటీ అధ్యక్షుడు గౌసోద్దీన్, కమిటీ సభ్యులు మంగళవారం ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేశ్వర్ రావు,మహమ్మద్ రంజాన్ అలీ, ఏజీపి మహమ్మద్ సాబీర్,మస్జీద్ కమిటీ సెక్రటరీ అజ్మాతుల్లా షరీఫ్ బాబా ఉపాధ్యక్షుడు తాజోద్దీన్,కమిటీ సభ్యులు మహమ్మద్ యాకుబ్, మహమ్మద్ బషీరొద్దీన్, మహమ్మద్ యాకుబ్ పాషా, మహమ్మద్ హైమద్ రజా, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు మహమ్మద్ హాజీ, మహమ్మద్ సాధిక్ పాషా, మహమ్మద్ గౌస్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఘన నివాళులు.

**-మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి** మహాత్ములు జన్మిస్తారు, సేవకు అంకితమవుతారు, చివరి శ్వాస వరకు దేశ సేవలో తరిస్తారు అని నిరూపించిన మాజీ రాష్ట్రపతి ఏ.పి.జే. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు నాగలక్ష్మి భార్గవ్, దుర్గాసత్యం, సంజాతం సంజాతనవాబ్, సత్యవేణి శ్రీనివాస్, స్వర్ణ వజ్రం, స్రవంతి శ్రీనివాస్, సాదేఖా ఖాదర్, మలగం రమేశ్, బంటు రమేశ్, సలీం, భారతీయ జనతా పార్టీ ఫ్లోర్ లీడర్ రమాదేవి శ్యామ్, తలకోల సుజాత, ఉబ్బపల్లి మధు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తిరునగరు భార్గవ్ మాట్లాడుతూ, ఏ.పి.జే. అబ్దుల్ కలాం దేశం కోసం తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన కలలు కనడమే కాకుండా వాటిని నెరవేర్చడంలో స్ఫూర్తిదాయకమైన నేతగా నిలిచారు. యువత భవిష్యత్ కోసం నిరంతరం తపించారు. విద్యావ్యవస్థలో మార్పు, దేశీయ శాస్త్ర సాంకేతికతలో అభివృద్ధికి ఆయన చేసిన కృషి దేశానికి చిరస్మరణీయమైంది. అబ్దుల్ కలాం జీవిత గాథ ప్రతి యువకుడికి ప్రేరణ. అని అన్నారు. ఈ సందర్భంగా కలాం అద్భుతమైన శాస్త్ర పరిశోధనలు, జాతీయ వాయుసేన పరిశోధన సంస్థలో (నాట్స్) చేసిన కృషి, రక్షణ రంగంలో అందించిన సేవలు, భారత మిస్సైల్ ప్రోగ్రాంలో ఆయన భాగస్వామ్యం వంటి విశేషాలను వివరించారు.

## పురుగుల మందు తాగి వ్యక్తి మృతి



తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:
మహమూద్ పట్నం గ్రామానికి చెందిన ఏశబోయిన లింగయ్య అనే వ్యక్తి కొద్ది రోజుల నుండి కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ మంగళవారం ఇంట్లో ఎవరు లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మ హత్య ప్రయత్నం చేసుకోగా చికిత్స గురించి మహబూబాబాద్ తరలిస్తుండగా మార్గ మధ్యలో మరణించడం జరిగిందని ఎస్సై మురళీధర్ రాజ్ తెలిపారు.తన కుమారుడు ప్రవీణ్ కుమార్ ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్సై తెలిపారు.

## నార్లపూర్ లో ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు



తరంగాలు/ నడికూడ
నడికూడ మండలంలోని నార్లపూర్ గ్రామంలోని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశానుసరం నడికూడ మండల అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అధ్యక్షతన నార్లపూర్ గ్రామంలోని ఇందిరమ్మ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కమిటీ లో అధ్యక్షుడు శనిగరపు వీరేశం, ఓనగోని సంతోష్, బండ శ్రీనివాస్, పింగిల్ వసంత, ప్రతాపరెడ్డి, కొత్తపల్లి పుష్ప, విటల్ లను ఏనుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు ఓరుగంటి రాజయ్య, బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఈర్ల చిన్ని, నడికూడ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు శనిగరపు సాంబయ్య, సమన్వయ కమిటీ సభ్యులు రవీందర్ యాదవ్, సీనియర్ నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :
మండలంలోని ఓబులపూర్ గ్రామంలో కందిక భద్రమ్మ మరణించగా వారి భౌతిక గాయానికి పూలమాలవేసి నివాళి అర్పించి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం5000 రూపాయలు చేసిన పాక్స్ చైర్మన్ తీగలకరుణాకర్ రావు .ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎంపీటీసీ గబ్బెట దేవదాస్ మొగులగాని కుమారస్వామి మాజీ గ్రామపార్టీ అధ్యక్షులు అలుగోజు అనిల్ కుమార్ మాజీ ఉప సర్పంచ్ కన్నెబోయిన కుమారస్వామి గౌడ సర్పంచ్ ఏంపెల్లి దర్గయ్య గౌడ్ గబ్బెట శివయ్య మాజీ వార్డ్ మెంబర్ లోంక మహేందర్ మోగులగాని లక్ష్మయ్య, చీపురు వెంకటస్వామి దొంతమల్ల సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## నాగపూర్ వేడుకలలో పాల్గొని అవకాశం దక్కించుకున్న గుంటి పిచ్చయ్య



తరంగాలు హుజూర్నగర్ ప్రతినిధి
అలరించిన ఏకపాత్రాభినయం అశోక్ సామ్రాట్ సిటీ కల్చర్ సెంటర్ ఏసియా ఆర్టీసీ క్రాస్ రోడ్ ఘంటసాల కళావేదిక హైదరాబాదు నందు జరిగిన ఓ నాట్యరవలి డాన్స్ అండ్ మ్యూజిక్ అకాడమ సందర్భంగా వైజాగ్ వారి 24వ వార్షికోత్సవ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గ మఠంపల్లి మండల కేంద్రమునకు చెందిన కళా ప్రపూర్ణ నట శ్రీ డాక్టర్ గుంటి పిచ్చయ్య ప్రదర్శించిన ఏకపాత్రాభినయం పలువురిని అమితంగా అలరించింది ఈ సందర్భంగా జనవరి నెలలో జరిగే శ్రీ విఘ్నేశ్వర కళానిలయం వారి జాతీయస్థాయి ఏకపాత్రాభినయ పోటీలలో నాట్ ఏ రవళి డాన్స్ అండ్ అకాడమీ వారి తరఫున డాక్టర్ గుంటి పిచ్చయ్య ప్రదర్శించే అశోక చక్రవర్తి ప్రదర్శించి ప్రదర్శించే అర్హత సంపాదించడం జరిగింది ప్రతి సంవత్సరం నాగపూర్ నందు జరిగే ఈ వేడుకల్లో పాల్గొనే అవకాశం దొరికినందుకు పలువురు కళాకారులు డాక్టర్ గుంటి పిచ్చయ్య కళా ప్రదర్శన అభిమానం అభినందించారు ఈ పోటీల్లో ఎంపికైనందుకు రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు సదానందం గారు ఉపాధ్యక్షులు పులికిష్టమూర్తి గారు అభినందనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు దైవాజ్ఞ శర్మ ఏ రామ్మోహన్రావు చక్రవర్తి వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులు క్రీడల్లో రాణించి ప్రపంచ స్థాయి గుర్తింపు పొందాలి

- చదువుతో పాటు క్రీడల ప్రాముఖ్యత గుర్తించాలి
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :
సీఎం కప్ క్రీడోత్సవాలకు సంబంధించిన క్రీడాజ్యోతి ర్యాలీ మంగళవారం జిల్లాకు చేరుకుంది. ఈ క్రీడాజ్యోతి ర్యాలీని ఖమ్మం సర్దార్ పటేల్ స్టేడియం వద్ద స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి తో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జెండా ఊపి టార్చ్ రిలే ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో విద్యార్థులు, యువత,క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ,విద్యార్థులు జిల్లా నుంచి ప్రపంచ స్థాయిలో రాణించే విధంగా క్రీడాకారులుగా తయారుకావాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంతో పాటు దేశానికి మంచి పేరు ప్రఖ్యాతులు తేవాలని కలెక్టర్ అన్నారు.గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అవకాశాన్ని అందిపుంచుకోవాలని ఆయన తెలిపారు. త్వరలో జరగబోయే సీఎం కఫ్ పోటీల్లో పట్టణ, మండలం, గ్రామీణ ప్రాంతాల నుంచి ఎక్కువ మంది క్రీడాకారులు పాల్గొన్నే విధంగా ప్రజలలో అవగాహన కల్పించేందుకు ఈ క్రీడాజ్యోతి ర్యాలీ ఉపయోగపడుతుందని కలెక్టర్ అన్నారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, క్రీడలపై పై మక్కువ పెంచుకోవాలని కలెక్టర్ సూచించారు. గ్రామాలలో మంచి మంచి క్రీడా నైపుణ్యం కలవారికి కొదువలేదని, అలాంటి వారు సీఎం కప్ పోటీలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. క్రీడల వలన మానసిక ఉల్లాసంతోపాటు పరిపూర్ణమైన ఆరోగ్యం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు,యువత దృష్టిని క్రీడల వైపు మళ్లించి క్రీడా తెలంగాణగా తీర్చిదిద్దటమే ఈ సీఎం కప్ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో క్రీడాకారులకు అన్ని సౌకర్యాలతో క్రీడా వసతులు రూపొందించడానికి పూర్తి సహకారం అందిస్తామన్నారు. సీఎం కప్ ద్వారా ఎంతో మంది క్రీడాకారులు వెలుగులోకి వస్తారన్నారు. పల్లెల నుంచి ప్రపంచ విజేతలను తయారు చేయటమే లక్ష్యంగా పని చేస్తామని చైర్మన్ తెలిపారు. తెలంగాణలో ప్రతి పల్లెకు క్రీడా సంస్కృతి వ్యాపించాలని ఆయన అన్నారు. యువత క్రీడలను ప్రొఫెషనల్ కెరీర్‌గా ఎంచుకునేందుకు ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందని, ఇందులో భాగంగా సీఎం కప్ పోటీలను నాలుగు అంచెల్లో నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామ, మండల, జిల్లా సహా రాష్ట్ర స్థాయిలో సీఎం కప్ పోటీలకు రంగం సిద్ధమైందని, సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలిచిన అథ్లెట్లకు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాల్లో క్రీడా రిజర్వేషన్ వర్తింపజేస్తున్నామని చైర్మన్ తెలిపారు.సీఎం కప్ క్రీడా జ్యోతి ర్యాలీ 16 రోజుల్లో 33 జిల్లాలు సాగుతుందని, 2023 జాతీయ క్రీడల్లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులు, ఇటీవల జాతీయ స్థాయి ఫుట్‌బాల్ పోటీల్లో విజేతగా నిలిచిన తెలంగాణ జట్టుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నగదు ప్రోత్సాహకాలు అందించారని చైర్మన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు, యువజన అభివృద్ధి అధికారి సునీల్ రెడ్డి, అధికారులు, కోచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల వైఖరి పై సీపీకి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి లేఖ..

-సామాన్యులతో పోలీసుల వ్యవహార శైలి మారిందని కామెంట్...



తరంగాలు/నర్సంపేట ఆర్సీ:
సామాన్యులతో పోలీసుల వ్యవహార శైలి మారిందని పోలీసుల వైఖరి పై వరంగల్ సీపీకి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మంగళవారం లేఖ రాశారు. నియోజకవర్గంలోని పోలీసు స్టేషన్లలో సామాన్య ప్రజలు నేరుగా తమ పిర్యాదులు చేసే పరిస్థితి నేడు లేదని,గత కొన్ని నెలలుగా పోలీసుల యొక్క మాటతీరు వ్యవహార శైలి ప్రజలను అవమానపరిచే విధంగా కించపరిచేదిగా ఉందని,ప్రతీ పిటీషన్ వెనక ఏ పార్టీ వారు ఉన్నారనే కోణంలోనే పోలీసులు పిర్యాదులు స్వీకరిస్తున్నారన్నారు. అధికార పార్టీ వారి తరపున వచ్చే పిటీషన్లకు మర్యాదగా ప్రవర్తించడం బీఆర్ఎస్ ఇతర పార్టీ వారి పిర్యాధులైతే అమర్యాదగా ప్రవర్తించడం అనేక సంఘటనలు గత కొద్ది రోజులుగా జరుగుతున్నాయన్నారు. అధికార పార్టీతో కుమ్మక్కై పరిష్కారం పేరుతో వసూళ్ళకు పాల్పడటం విచ్చల విడిగా జరుగుతుంది. కొన్ని పోలిస్ స్టేషన్లలో పోలీసు అధికారులు పిటీషనర్ కు వ్యతిరేఖమైన మాటలు చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల కాలంలో జరిగిన అనేక సంఘటనల్లో పోలీసుల వైఫల్యం అధికార పార్టీ వారి మాటలకు ప్రభావితం అవుతూ వారికి దాసోహం అయి పని చేస్తూన్నారు తప్ప ప్రజల కోణంలో పోలీసులు పనిచేయడం లేదన్నారు. గత కొన్ని నెలలుగా జరుగుతున్న తతంగం,పదుల సంఖ్యల్లో కేసుల్లో పోలీసులు వ్యవహరించిన తీరు తెన్నులు ఇతర అక్రమాలపై అన్ని రకాలతో కూడిన ఆధారాలను తమకు అందచేయడానికి సిద్ధంగా ఉన్నాము. దీనిపై ప్రత్యేక ఇంటెలిజెన్స్ ఎస్బీ ఎలా రిపోర్ట్ చేస్తున్నారో తెలుయదు డివిజన్ లో జరిగిన అనేక సంఘటన పట్ల ఉన్నత స్థాయి అధికారితో విచారణ చేపడితే అన్ని రకాల ఆదారాలు పోలీస్ అధికారులకు అందజేయడం జరుగుతుంది. 10ఏండ్లు తాము అధికారంలో ఉన్నాము. పరిపాలన సాగించాము ఎక్కడా కక్షపూరిత రాజకీయాలు, రాజకీయ విద్వేషాలు అరాచకాలకు తాము పాల్పడలేదు. శాంతి యుతమైన నర్సంపేట ప్రాంతం నేడు అశాంతి వైపు నడిపే కుట్ర చేస్తున్నది ఎన్నిక కాబడిన ప్రజా ప్రతినిధులే కుట్రలు చేస్తే ప్రజలు పోలీసుల వద్దకు వస్తారు అలాంటి పోలీసులే ఈ రకంగా ప్రజలకు వ్యతిరేఖంగా ప్రవర్తిస్తే ఎవరికి చెప్పుకోవాలి. శాంతి భద్రతల వైఫల్యానికి కొన్ని ఉదాహరణలు సైతం మీ ముందు ఉంచుతాము. చెన్నారావు పేట పోలీస్ స్టేషన్ లో ఇప్పటివరకు 4 గురు ఎస్ హెచ్ ఓ లు మారారు. నర్సంపేట పోలీస్ స్టేషన్ లో జరుగుతున్న వసూళ్ళ దందా తతంగం అరాచకాలు ప్రజాప్రతినిదులను అగౌరవ పర్చటం కబ్జాలకు పోలీసులే నిలబడి హద్దులు ఏర్పాటు చేయించడం లాంటి ఘటనలు వాటి ఆధారాలు ఉన్నాయి. అనేక దందాలలో పోలీసులు ప్రత్యక్షంగానే పాల్గొంటుండటం బహిరంగ రహస్యం నియోజకవర్గంలో ఎవరిని అడిగినా ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తారు. నర్సంపేట పోలీస్ స్టేషన్ లో ఇప్పటికి 8 మంది ఎస్ ఐ లు మారారు. దుగ్గొండి సర్కిల్ లో 10 నెలల్లో 3 మంది సీఐలు మారటం జరిగింది. దీన్ని బట్టి శాంతి భద్రతలు ఏ స్థాయిలో విఫలం చెందాయో అర్థం చేసుకోవచ్చు దీనికి భాద్యులు ఎవరనేది విచారణ జరపాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ ఘటనలకు సంబందించిన అన్ని ఆధారాలను గత మూడు నెలలుగా మా మండల నాయకుల ద్వారా సేకరించడం జరిగింది. ప్రశాంతంగా ఉన్న నర్సంపేట నియోజకవర్గంలో హింస,కక్ష పూరిత రాజకీయాలకు వేదిక చేయడం హేయమైన చర్య పోలీసులు ఈ అక్రమాలకు అండగా నిలబడటం మంచిది కాదు. ఈ అంశంపై సమీక్ష నిర్వహించి ఉన్నతస్థాయి విచారణ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. మెడికల్ కళాశాల వ్యవస్థాపకునిగా నర్సంపేటలో నిర్మించిన మెడికల్ కళాశాల ప్రారంభోత్సవానికి స్వయంగా ముఖ్యమంత్రిని,మంత్రులను నేను లేఖ ద్వారా ఆహ్వానిస్తే నన్ను హౌస్ అరెస్ట్ చేయడంతో పాటు మా మండల నాయకత్వాన్ని జిల్లాలో వివిధ పోలీస్ స్టేషన్లలో నిర్బంధించడం పోలీస్ దుశ్చర్యంగా భావిస్తున్నాను. ఈ ఘటనకు సంబంధించి పూర్తి విచారణ చేసి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని తెలంగాణ రాష్ట్ర నేతమాజీ ఎమ్మెల్యే పెద్దిసుదర్శన్ రెడ్డి సిపికి రాసిన లేఖలో పేర్కొన్నారు.

# పోలీసు ఉద్యోగస్తుల పెండింగ్ బిల్లులు విడుదల చేయాలి

-సచివాలయంలో ఆర్థికశాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావు ని కలిసి వినతి పత్రం సమర్పించిన బీసీ నేత లింగంగౌడ్



తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి
శాంతిభద్రతలు కాపాడడం కోసం రేయింబవళ్ళు తమ కుటుంబాలను వదిలి పండుగ సెలవు దినం అనేవి లేకుండా విధులు నిర్వహిస్తున్న పోలీసు ఉద్యోగస్తుల పెండింగ్లో ఉన్నటువంటి బిల్లులన్నీ దాదాపు రెండు సంవత్సరాలుగా 15 టిఏలు,5 డిఏలు పిఆర్సి, ఏరియర్స్,వైద్య బిల్లులు మొదలగు పెండింగ్లో ఉన్నాయి అని ఒక్కో పోలీస్ కు రెండు లక్షల నుంచి మూడు లక్షల వరకు బకాయిలు పెండింగ్లో ఉన్నందున ఆ యొక్క బిల్లులన్ని విడుదల చేయాలని మంగళవారం సచివాలయంలో ఆర్థికశాఖ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే.రామకృష్ణ రావు ని కలిసి వినతి పత్రం సమర్పించినట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఆరోగ్య భద్రత కార్డు ఉందని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళితే ప్రైవేట్ ఆస్పత్రి యాజమాన్యాలు నిరాకరిస్తున్నాయని అన్నారు. పెండింగ్ బిల్లుల బకాయిలు విడుదల చేయకపోవడం వల్లనే ఈ యొక్క హాస్పటల్ నిరాకరిస్తున్నాయని సందర్భంగా ఆయన పేర్కొన్నారు. వేంటనే అన్ని రకాల బిల్లులు విడుదల చేయాలని లింగంగౌడ్ కోరారు.

## గాజులరామారం మున్సిపల్ సర్కిల్ లో

# లెక్కలేని అక్రమ కట్టడాలు

**కుత్బుల్లాపూర్ తరంగాలు**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం సర్కిల్ పరిధిలోని రోజురోజుకు అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. మున్సిపల్ అధికారులు మాత్రం కళ్ళు మూసుకొని ఇట్టి నిర్మాణాలకు వత్తాసు పల్కుతున్నారు. వివరాల్లోకి వెళితే.... గాజులరామారం సర్కిల్ పరిధిలోని మహాదేవపురం ఐశ్వర్య లే అవుట్, గాజుల రామారం వోక్షిత ఎన్ క్లేవ్ పరిధిలోని ఇష్టానుసారంగా సెట్ బ్యాక్స్, ఫైర్ సేఫ్టీ నిబంధనలు ఉల్లంఘించి నిర్మాణాలు చేపడుతున్నారు. సదరు నిర్మాణ దారులకు అధికారులు సహకరిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అయినా ఇవేమీ పట్టించుకోకుండా నియమనిబంధనలకు నీళ్ళొదిలి అధికారులు కార్యకలాపాలకు సాగిస్తున్నారని, అందినకాడికి దోచుకుంటున్నారని తెలిసినా బిల్డర్లు మున్సిపల్ చట్టాలను ఉల్లంగించినా అధికారులు మౌనం వహించడం గమనార్హం. సర్కిల్ పరిధిలోని జీం2 అంతస్థులకి అనుమతులు తీసుకుని ఎన్ఓసీ రిలీజ్ అయ్యాక ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపడుతున్నారు. ఈ అక్రమ నిర్మాణాల వల్ల ప్రభుత్వానికి భారీగా గండి పడుతున్నా, తమ జేబులు నిండితే చాలు అన్నట్లుగా అధికారుల తీరు ఉండడం విశేషం. నిర్మాణదారులు స్థానిక నాయకుల అండదండలతో, అధికారులతో కుమ్మక్కై అక్రమాలను సక్రమాలు గా మారుస్తూ రెచ్చిపోతున్నారు. అక్రమ నిర్మాణాలను వదిలేస్తూ జేబులు నింపేసుకుంటున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నా, అనేవాళ్ళు అంటూనే ఉంటారు. మనం చేసే పని చేసుకుందాం...అన్నట్లు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు తరచుగా వినిపిస్తున్నాయి. యదా రాజా.. తథా ప్రజా అన్నట్లుగా ఉన్నతాధికారుల అడుగు జాడల్లోనే




మల్లారెడ్డి నగర్ ఫేజ్ 1 రోడ్ నెంబర్ 1



రక్షిత్ ఎంక్లేవ్ ప్లాట్ నెంబర్ -83

కిందిస్థాయి సిబ్బంది నడుస్తున్నారు. అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న తీరుతో నిబంధనలకు పాతరేస్తూ విచ్చల విడిగా బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్నాయి. జీహెచ్ఎంసీ ఆదాయానికి గండి కొడుతూ వందల సంఖ్యలో నూతన భవనాల అక్రమ నిర్మాణాలు కొనసాగుతున్నాయి. అక్కడ ఉన్న స్థలానికి కడుతున్న నిర్మాణానికి ఎక్కడా పొంతన లేకుండా పోతుంది. వందల కోట్ల ఆదాయానికి భారీగా గండి...గాజుల రామారం సర్కిల్ పరిధిలోని సాగుతున్న నిర్మాణాలతో వలన జీహెచ్ఎంసీకి భారీగా ఆదాయం చేకూరాలి, కానీ మున్సిపల్ అధికారుల తీరుతో సంస్థ ఆదాయానికి అధికారులే గండి కొడుతున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అధికారులు ఇప్పటికైనా అక్రమ నిర్మాణాలపై దృష్టి సారిస్తారో లేదో వేచి చూడాలి.



ఐశ్వర్య ఎస్టేట్.... ప్లాట్ నెంబర్ 43

# సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ప్రత్యేక విభాగం

**-వరంగల్ పోలీస్‌కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**

వరంగల్ పోలీస్‌కమిషనరేట్ పరిధిలో సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తునట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ తెలిపారు.ఇటీవల కాలంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది పలు వ్యక్తిగత సమస్యలతో పాటు, శాఖపరమైన సమస్యలతో బాధపడుతున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టికి రావడంతో సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో వుంచుకోని వారి సమస్యలను పరిష్కరించేందుకు గాను వరంగల్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయములోని పోలీస్ కంట్రోల్ రూంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయడం



జరిగింది.ఇందుకోసం కంట్రోల్ రూంకు చెందిన మహిళా ఏఎస్ఐ జ్యోతి ప్రియాంకను నోడల్ అధికారిగా నియమించడం జరిగింది.ఇకపై పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగతం కాని శాఖపరమైన సమస్యలు వుంటే నోడల్ అధికారి ఫోన్ నంబర్ 9948685494 ఫోన్ ద్వారా తమ ఫిర్యాదులు, సమస్యలను తెలియజేయాల్సి వుంటుంది.ఈ విధంగా వచ్చిన ఫిర్యాదులను సదరు నోడల్ అధికారి పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుకవెళ్ళి సమస్య పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుంది.ముఖ్యంగా సిబ్బంది తమ వ్యక్తిగత సమస్యలు, శాఖపరమైన సమస్యలు పోలీస్ కమిషనర్‌ను ప్రత్యక్షంగా కలుసుకోని తెలియజేసేందుగాను ఇకపై పోలీస్ సిబ్బంది కేవలం ప్రతి శనివారం రోజున మాత్రమే పోలీస్ కమిషనరేట్ కు రావల్సి వుంటుందని,అలాగే పోలీస్ కమిషనర్‌ను కలిసేందుకు వచ్చే సిబ్బందికి స్టేషన్ అధికారులు తప్పని సరిగా అనుమతి మంజూరు చేయాల్సిందేనని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు ఉత్తర్వులు జారీచేసారు.

# బురద జల్లే రాజకీయాలు మానుకోవాలి

**-రాజకీయాలకు అతీతంగా మత్స్యకారుల అభివృద్ధి**

**-కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ**

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**

బిఆర్ఎప్ ప్రభుత్వం కంటే నాణ్యమైన చేప పిల్లలను ప్రజా పాలనలో కాంగ్రేస్ ప్రభుత్వం పంపిణీ చేస్తున్నదని కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ అన్నారు.మంగళవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో ఆయన కాంగ్రేస్ పార్టీ మండల నేతలతో పాటు గ్రామ నాయకులతో కలిసి చేరువును సందర్శించారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన చేప పిల్లల పంపిణీ పేర భారీ మోసాలకు పాల్పడిన నేతలు నేడు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందని ఆయన ఎద్దేవా చేశారు. మత్స్యకారులకు జీవనోపాధి పేర చేసిన చేపల పంపిణీ చాటున కల్తీలకు పాల్పడి మత్స్యకారులను మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.కాంగ్రేస్ ప్రభుత్వంలో చేపడుతున్న చేపల పంపిణీలో గత ప్రభుత్వంలో చేసినట్లు మోసాలకు



పాల్పడకుండా నాణ్యమైన చేపలను అందించాలనే సంకల్పంలో ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.జీవనోపాధే లక్ష్యంగా పని చేస్తున్న ప్రభుత్వం నుండి సమస్యలుంటే పరిష్కరించుకునే ప్రయత్నం చేయకపోగా నగదు బదిలీ, పరిమాణం అంటూ పనికిరాని విమర్శలు చేస్తూ మత్స్యకారుల జీవితాల్లో చిచ్చు పెట్టే ప్రయత్నం చేస్తున్న బిఆర్ఎస్ నేతలు ఇప్పటికైనా నీచ రాజకీయాలు మానుకోవాలని సత్యనారాయణ హితవు పలికారు.స్థానిక మత్స్యకారులు నేతలు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేప పిల్లల పంపిణీలో మోసాలకు పాల్పడ్డారని పంపిణీ చేసిన చేపల్లో సగటున 2 టన్నులు తెల్ల చేపలు వస్తే సుమారు 4 టన్నుల వరకు బురక చేపలు వచ్చాయని నాడు ఆ ప్రభుత్వాన్ని బద్నాం చేయాలనుకుంటే చేసే వాళ్లమని ఆ ప్రభుత్వంలో చేసిన పంపిణీ కంటే మరింత నాణ్యతతో ఈ చేప పిల్లల పంపిణీ జరుగుతున్నదని, ఉద్దేశ్య పూర్వకంగా ప్రభుత్వంపై బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో కాంగ్రేస్ పార్టీ జిల్లా నాయకులు పోశాల వెంకన్న గౌడ్ ,మండల మత్స్యకార సంఘం సలహాదారుడు గుంటి కుమారస్వామి, మత్స్యకార సంఘం కొత్తపల్లి గ్రామ అధ్యక్షుడు బచ్చల వీరన్న, కొత్తపల్లి గ్రామ కాంగ్రేస్ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి యాదగిరి,మత్స్యకార సంఘం దమ్మన్నపేట గ్రామ ఉపాధ్యక్షుడు చిరబోయిన రాజు,బచ్చెల స్వామి ,దేవెందర్, సాయిలు,భిక్షపతి,మహర్‌స్వామి,పొన్నం నర్సయ్య, భిక్షపతి,,స్వామి, రాములు,కుక్కల అబ్బయ్య,నిమ్మరబోయిన పైడి,నల్లతీగల రవి, శ్రీ రామోజు బ్రహ్మచారి, చిన్న కొమురయ్య తదితరులు పాల్గోన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన

**-టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య**

**తరంగాలు/పరకాల**



మంగళవారం రోజున పరకాల నియోజకవర్గం పరకాల టౌన్ సి ఎస్ ఐ కాలనీలో నాలుగు రోజుల క్రితం మడికొండ రమేష్ అనారోగ్యంతో చనిపోయిన విషయం తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి అదేవిధంగా కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొచ్చు కృష్ణరావు ను పరామర్శించిన్నారు ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య వెంట పరకాల టౌన్ అధ్యక్షుడు శ్రీనివాస్, టీజిఎస్ఆర్ టి సి గౌరవ అధ్యక్షుడు సోద రామకృష్ణ, పరకాల కౌన్సిలర్లు మడికొండ సంపత్, ఏకు రాజు, పోరడ్ల సంతోష్, నల్లెల జ్యోతి-అనిల్, మాజీ సేవాదళ్ జిల్లా బొచ్చు చందర్, మాజీ ఎంపీపీ ఒంటెర్ రామ్మూర్తి, ఎస్ టి సెల్ పరకాల అధ్యక్షుడు పాలకుర్తి శ్రీనివాస్, ఎస్సీ సెల్ పరకాల అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తిరుపతిరావు, రాజేశ్వరరావు, బొచ్చు భాస్కర్, రంజన్ అలీ పరకాల టౌన్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కడకంచి మల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెసు పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ కడకంచి మల్లయ్య అనారోగ్యంతో మృతిచెందగా ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మల్లయ్య మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వీరివెంటా మండల కాంగ్రెసు పార్టీ అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, మాజీ జడ్పీటీసీ కొడిత్యాల నరెందర్ గుప్తా,పిఎసిఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

## కోణార్క్ ఎక్స్ప్రెస్ లో 10కేజీల గంజాయి పట్టివేత...




**తరంగాలు -ఖమ్మం**

మంగళవారం ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఆధ్వర్యంలో కోణార్క్ ఎక్స్ప్రెస్ రైలు లో ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందని ఈ తనిఖీల్లో సుమారు 10 కేజీలు గంజాయిని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందని ఎక్సైజ్ సీఐ రామ్మూర్తి ఒక ప్రకటనలో తెలిపారు.

## తొర్రూర్ లోని జ్యోతిరావు పూలే పాఠశాలకు అద్దె చెల్లించట్లేదని పాఠశాలకు తాళం



**తరంగాలు - తొర్రూర్**

మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే పాఠశాలకు గత కొన్ని నెలలుగా అద్దె బకాయలు చెల్లించడం లేదని మంగళవారం భవన యజమాని గేట్లకు తాళాలు వేసి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కొన్ని నెలల నుంచి ప్రభుత్వ బకాయిలు చెల్లించడం లేదని, వెంటనే స్పందించి బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# దుండగులను కఠినంగా శిక్షించాలి



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం,ఆల్ ఇండియా ఓబీసీ జాక్ ఆధ్వర్యంలో దేశాయిపేట లో మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన స్థలాన్ని సందర్శించి అక్కడ స్థానికులను జరిగిన సంఘటనపై వివరాలు అడిగి తెలుసుకున్న అనంతరం పూలే నూతన విగ్రహాన్ని పోలీసులు పునర్ ప్రతిష్ట చేయడం సంతోషాన్ని వ్యక్తం చేశారు పూల విగ్రహానికి పూలమాలలు వేసి విగ్రహాన్ని ధ్వంసం చేసినటువంటి దుండగులను పట్టుకొని కఠినంగా శిక్షించాలని గతంలో కరీమాబాదు లో దసరా సందర్భంగా ఇలానే జరిగిందని అప్పుడు ప్రభుత్వం బీసీ నాయకులను అరెస్టు చేసిన సంఘటన గుర్తు చేశారు.ఇప్పుడు బీసీ ఎస్సీ ఎస్టీ సంఘాలు నాయకులు స్పందించే లోపే పోలీసులు విగ్రహాన్ని ప్రతిష్ట చేసి ఉద్యమాన్ని నీరుగార్చే ప్రయత్నం చేశారు అయినా మహనీయుల విగ్రహాలను కాపాడుకోవాల్సిన బాధ్యత మనదేనని ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్న దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రభుత్వాలకు పోలీస్ శాఖకు విన్నపం చేశారు.ఈ కార్యక్రమంలో ఆలిండియా ఓబీసీ జాక్ చైర్మన్ సాయిని నరేందర్,తెలంగాణ జిల్లాల పూలే యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ తాడిశెట్టి క్రాంతి కుమార్,మాజీ ఉద్యోగ సంఘాల నాయకులు దార జనార్ధన్ గౌడ్,బీసీ జాక్ వైస్ చైర్మన్ పటేల్ వనజ,అరుణ్ అక్క, తాటికొండ సద్గుణ,బీసీ నాయకులు నలుబోల రవికుమార్,అనిశెట్టి సాయి తేజ,నలుబోలా అమరేందర్,కొండి కృష్ణ గౌడ్,నలుబోలా సంజయ్,మామిడి రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ పాత్రికేయులు నాయకపు సుభాష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన

**-టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి**



**తరంగాలు/ పరకాల**
సీనియర్ జర్నలిస్ట్, ఆత్మీయ సోదరుడు నాయకపు సుభాష్ అకాల మరణం తీవ్ర దిగ్బ్రాంతికి వ్యక్తం చేశారు. టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్య అన్నారు. తీవ్ర గుండె పోటుకు గురై చికిత్స పొందుతూ మరణించడంతో భీమారంలోని వారి స్వగృహానికి వెళ్లి వారి కుమారుడిని కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. జర్నలిస్ట్ గా ప్రజా సమస్యలపై అంకిత భావంతో పని చేసే వారని, అలాంటి వ్యక్తి నేడు అకాల మరణం చెంది మన మధ్య లేడు అనే నిజాన్ని నమ్మలేకపోతున్నట్లు తెలిపారు. వృత్తి పరంగానే కాకుండా వ్యక్తిగతంగా కూడా ఎంతో సానిహిత్యంగా ఉండే వ్యక్తిని కోల్పోవడం చాలా బాధాకరమని తెలిపారు. సుభాష్ ఆకస్మిక మరణం జర్నలిస్ట్ సమాజానికి తీరని లోటని అన్నారు. అయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ దేవున్ని ప్రార్థించారు. వారి వెంట సీనియర్ కాంగ్రెస్ నాయకులు జిల్లా అధ్యక్షుడు మార్క్ విజయ్ కుమార్, చారి, బ్రహ్మ, ప్రేమ్ సాగర్ పాల్గొన్నారు.

## బిల్యా నాయక్ తాండలో తుల్జా భవాని మాత పండుగ వేడుకల్లో పాల్గొన్న

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**



యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం బిల్యా నాయక్ తాండ గ్రామంలో తుల్జా భవాని మాత పండుగలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెద్ద ఎత్తున భారీ గజమాలతో ఘన స్వాగతం పలికారు.గ్రామానికి చెందిన ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మాడోతో సుధాకర్ స్వగృహంలో తుల్జా భవాని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు

# తెగ తాగేశారు...

**●వరంగల్ డివిజన్ పరిధిలో రూ.142 కోట్ల మద్యం విక్రయాలు**






**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ డివిజన్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ పరిధిలో ములుగు జిల్లా మినహా హన్మకొండ, వరంగల్,జనగామ, మహబూబాబాద్,భూపాలపల్లి ఐదు జిల్లాలు ఉన్నాయి. కాగా దసరా పండగ నేపథ్యంలో మద్యం విక్రయాలు జిల్లాలో జోరుగా జరిగాయి. 14 రోజుల వ్యవధిలో రూ.142 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఐదు జిల్లాలో ఉన్న మొత్తం వైన్స్ షాపులు 294 కాగా 132 బార్ షాపులు కొనసాగుతున్నాయి. ఈ షాపులకు గాను వైన్ పెట్టెలు (ఐఎంఎల్ బాక్సులు) 1,29,741 కాగా 2,53,666 లక్షల బీరు కేసులను విక్రయించారు. ఈ నెల 1వ తేదీ నుంచి గణాంకాలు పరిశీలిస్తే.. 14 రోజుల్లో మొత్తం రూ.14279.54 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. జిల్లాల్లో దసరా, బతుకమ్మ సంబరాలలో భాగంగా ప్రతి ఇంట్లో మటన్, చికెన్ తో పాటు మద్యం ఏరులై పారిందని చెప్పవచ్చు. సాధారణ రోజుల్లో విక్రయాలతో పోలిస్తే 50 శాతం అధికంగా మద్యం అమ్మకాలు జరిగాయని దుకాణదారుల ద్వారా తెలిసింది. ఈ ఏడాదిలో ఈ రెంజ్ లో బీర్ల అమ్మకాలు జరగడం ఇదే రికార్డు అని ఎక్సైజ్ వర్గాలు చెబుతున్నాయి. అయితే దసరా, బతుకమ్మ పండుగల సందర్భంగా లిక్కర్ అమ్మకాలు భారీగా పెరిగాయి. గతేడాది అక్టోబర్ 1 నుంచి 14 వరకు రూ.94.53 కోట్ల మద్యం అమ్మకాలు జరగగా... ఈ ఏడాది 14 రోజుల్లో గతంలో కుంటే 48 శాతం మద్యం అదనంగా సేవించారని గణాంకాలు చెబుతున్నాయి.

**జిల్లాల వారిగా మద్యం విక్రయాలు ఇలా....**

**-హన్మకొండ**
లిక్కర్ (బాక్సులు) 45,168 బీర్లు 54,056 రూ .5047.579.. లక్షలు

**-వరంగల్**
లిక్కర్ (బాక్సులు)22,881,బీర్లు 45,790 రూ.2425.60 లక్షలు

**-జనగామ**
లిక్కర్ (బాక్సులు) 25,120,బీర్లు 44,689,రూ.5.2620.87 లక్షలు

**-మహబూబాబాద్**
లిక్కర్ (బాక్సులు) 21,334,బీర్లు 39,082, రూ.2269.84 లక్షలు

**-భూపాలపల్లి**
లిక్కర్ (బాక్సులు) 15,238, బీర్లు 40,049, రూ 1814.648 లక్షలు

మొత్తం 14279.54 కోట్ల మద్యం విక్రయాలు జరిగినట్లు అధికారులు స్పష్టం చేశారు.

## నిత్యం తాగు సాగు జలాల కొరకై కొనసాగుతున్న
# ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రయాణం

**-తుర్కపల్లి మండలం మల్కాపూర్ వద్ద కాల్వలను సందర్శించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**-ఆలేరు నియోజకవర్గంలో ప్రతి చెరువు నింపే దాకా విశ్రమించేదే లేదన్న ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలో ఇప్పటికే నలుమూలల నుండి గోదావరి జలాలు ప్రవహిస్తుండగా మంగళవారం రోజు తుర్కపల్లి మండలం మల్కాపూర్ వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కాల్వలను సందర్శించారు. ఎస్సారెస్పీ నుండి, మల్లన్నసాగర్, కొండపోచమ్మ ప్రాజెక్ట్ నుండి తుర్కపల్లి మండలం వాసాలమర్రి, మల్కాపూర్,సంగ్య తాండల మీదుగా వెంకటపూర్ గ్రామ శివారులో ఉన్న తోక చెరువు నిండి మల్లాపూర్, సైదాపూర్, మాసాయిపేట మీదుగా పలు చెరువులను నింపుతున్నారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిత్యం ప్రాజెక్టులను కాల్వలు,చెరువులు, సందర్శిస్తున్నారు. అధికారులతో మాట్లాడి గొలుసుకట్టు కాల్వల ద్వారా ఆలేరు నియోజకవర్గం లోని ప్రతి చెరువు నింపేందుకు కృషి చేస్తున్నారు.

## చికిత్స పొందుతూ మహిళా కానిస్టేబుల్ ధరణి మృతి



**తరంగాలు/ నల్లబెల్లి:**
ఇటీవల నల్లబెల్లి పోలీస్ స్టేషన్ క్వార్టర్స్ లో ఆదివారం షార్ట్ సర్క్యూట్తో అగ్ని ప్రమాదానికి గురై తీవ్ర గాయాలైన మహిళా కానిస్టేబుల్ జోరుక ధరణి హాస్పిటల్లో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు నల్లబెల్లి ఎస్సై తూముల ప్రశాంత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం జనగామ జిల్లా పెంబర్తికి చెందిన జోరుక ధరణి 2020 సంవత్సరంలో కానిస్టేబుల్ గా నియామకం జరిగింది.మొదట కానిస్టేబుల్ గా పరకాల లో పనిచేసి ప్రస్తుతం నల్లబెల్లిలో విధులు నిర్వహిస్తుంది.తన స్కూటీలో పోసుకునేందుకు తెచ్చి పెట్టుకున్న పెట్రోల్ తీసే క్రమంలో కింద పడగా అదే రూమ్ లో ప్రమాదవశాత్తు షార్ట్ సర్క్యూట్ జరగి పెట్రోల్ కు అంటుకోగా ఒక్కసారి మంటలు చెలరేగాయని తమను తాము రక్షించుకోవడానికి దుప్పటిని కప్పగా మంటల తీవ్రత ఎక్కువ అవ్వడం వల్ల ధరణి కేకలు వేయగా తోటి సిబ్బంది ప్రమాద స్థలానికి చేరుకొని ధరణిని కాపాడారు.అనంతరం పెట్రోలింగ్ వాహనంలో వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం శ్రీ ఉదయ ఆసుపత్రికి తీసుకువెళ్లగా చికిత్స పొందుతూ మృతి చెందిందని తెలిపారు.మృతురాలి అన్న జోరిక వంశీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రశాంత్ తెలిపారు.

## సమీకృత గురుకుల పాఠశాలకు భూమిని పరిశీలించిన కలెక్టర్



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హనుమకొండ జిల్లా పరకాల మండలం రాజి పేట వద్ద సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం గుర్తించిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం పరిశీలించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం అధికారులు 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించగా ఆ స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు.ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ,తహసిల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.సమీకృత గురుకుల పాఠశాల స్థలంతో పాటు రహదారి,ఇతర సౌకర్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యాయని,ఇందులో పరకాల నియోజకవర్గం పరకాల మండలానికి ఒక స్కూలును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.ఈ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు. సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి గుర్తించిన ప్రభుత్వ భూమికి నిర్ణయించిన హద్దులను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం జరగనుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ అండ్ బి ఈ ఈ సురేష్ బాబు, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ ఇతర అధికారులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి






**-వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా**

**తరంగాలు ప్రతినిధి /వరంగల్:**
ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించుటకు కృషి చేయాలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా చెప్పారు. మంగళవారం వరంగల్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటి సమావేశం నిర్వహించారు. ఈ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలను తప్పక పాటించాలని కలెక్టర్ చెప్పారు.
జిల్లాలోని 2 లక్షల 66 వేల 664 లబ్ధిదారులకు 509 రేషన్ షాపుల ద్వారా ప్రతినెల నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ తెలిపారు. జిల్లాలోని 919 అంగన్వాడి సెంటర్ల ద్వారా ఆరోగ్య లక్ష్మి పథకం క్రింద గర్భిణి బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో ప్రజలకు,అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం, నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ఆహార భద్రతా చట్టం ప్రకారం నాణ్యమైన బియ్యం, నిత్యావసర సరుకులు అందించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఫోర్టిఫైడ్ బియ్యం వినియోగం కారణంగా మహిళల్లో ముఖ్యంగా గర్భిణీలు, బాలింతలు, చిన్న పిల్లల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం అధిగమించవచ్చన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యం ప్రయోజనాలు ప్రజలకు తెలియజేసి, వాటిని వినియోగించేలా అవగాహన కలిగించాలన్నారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద ఖచ్చితమైన తూకం ఉండేలా చూడాలన్నారు. థంబ్ వేసిన వెంటనే డీలర్లకు రేషన్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలకు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు,సంక్షేమ వసతి గృహాలకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ, వినియోగంపై పటిష్టమైన నిఘాతో తనిఖీలు చేయాలన్నారు. ఇందుకోసం పౌర సరఫరాలు,రెవిన్యూ, ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతలు అధికారుల ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలు, వసతి గృహాలలో ఆహరం నాణ్యతలు తరచూ తనిఖీలు చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవకతవకలకు పాల్పడిన ఏడుగురు రేషన్ డీలర్లుపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు రేషన్ దుకాణాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. విజిలెన్స్ కమిటి సభ్యులు హాస్టళ్లు తనిఖీ చేసి మెనూ పాటిస్తున్నారా లేదా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు. కమిటి సభ్యులు చేసిన సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకుంటామని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉమారాణి , డిఆర్డిఓ కౌసల్యాదేవి, జడ్పీ సిఈఓ రామి రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా పౌర సరఫరాల శాఖ డియం సంధ్యారాణి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య, రేషన్ దుకాణ డీలర్ సంఘ కార్యదర్శి దామోదర్, ఉపాధ్యక్షులు రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సన్న ఒడ్లు,దొడ్డు ఒడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలి.

**-జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి**



**తరంగాలు /నల్లగొండ ప్రతినిధి:**
ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సన్నవడ్లు ,దొడ్డు వడ్లు వేరువేరుగా కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ సి .నారాయణ రెడ్డి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహకులను ఆదేశించారు. రైతులు సైతం సన్న వడ్లు, దొడ్డు వడ్లను వేరు వేరుగా కేంద్రాలకు తీసుకువచ్చి సహకరించాలని కోరారు. మంగళవారం ఆయన నల్గొండ జిల్లా, తిప్పర్తి మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1 నుండి చౌక ధర దుకాణాల ద్వారా లబ్ధిదారులకు సన్నబియ్యాన్ని పంపిణీ చేయనున్నట్లు ఇది వరకే ప్రకటించిందని, అందువల్ల సన్న వడ్లను ప్రత్యేకంగా కొనుగోలు చేస్తే సన్న బియ్యం పంపిణీ చేసేందుకు అవకాశం ఉంటుందని, దీనివల్ల రైతులకు, కార్డుదారులకు మేలు జరుగుతుందని అన్నారు. ప్రత్యేకించి రైతులకు లాభం చేకూర్చేందుకు సన్నవడ్లకు రాష్ట్ర ప్రభుత్వం 500 రూపాయల బోనస్ ను సైతం ప్రకటించినట్లు కలెక్టర్ వెల్లడించారు. ఈ వానాకాలం పండించిన గ్రేడ్-ఏ ధాన్యానికి 2320 రూపాయలు, సాధారణ రకానికి 2300 రూపాయలు క్వింటాలకు మద్దతు ధరను ప్రభుత్వం ఇస్తున్నదని, సనధాన్యానికి మరో 500 రూపాయల బొనస్ ను అదనంగా ఇస్తున్నదని తెలిపారు. అందువల్ల ఎట్టి పరిస్థితులలో దొడ్డు ధాన్యాన్ని సన్నధాన్యాన్ని మిక్స్ చేయవద్దని చెప్పారు .సనాధాన్యంలో సైతం వెరైటీ వారిగా రైస్ మిల్లులకు పంపించి సన్నబియ్యాన్ని పొందినట్లయితే సన్న బియ్యం తినే అందరికీ మేలు జరుగుతుందని అన్నారు. రైతులు ప్రైవేటు మిల్లర్లకు ధాన్యాన్ని అమ్మకుండా ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని, ఇంకా నెలరోజుల పాటు వర్షాలు వచ్చేందుకు అవకాశం ఉన్నందున కొనుగోలు కేంద్రాలలో వర్షానికి ధాన్యం తడవకుండా అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాలని, ముఖ్యంగా ఎప్పుడు కొన్న ధాన్యం అప్పుడే మిల్లులకు పంపించే విధంగా లారీలు ,హమాలీలు, గన్ని బ్యాగులు, టార్పాలిన్లు, తూకం వేసే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్ని సిద్ధంగా ఉంచాలని అన్నారు. తేమ శాతం 17 కన్నాతక్కువ ఉన్న వాటిని అదే రోజు సాయంత్రంలోగా కొనుగోలు చేసి మిల్లులకు పంపించాలని ,కొనుగోలు చేసిన ధాన్యానికి తక్షణమే చెల్లింపులు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన చెప్పారు. జిల్లాలో తిప్పర్తి ధాన్యం కొనుగోలు సెంటర్ కు ప్రత్యేక స్థానం ఉందని, గతంలో సైతం పెద్ద ఎత్తున ఇక్కడి నుండి ధాన్యం కొన్నట్టు తెలిపారు. ఈ సంవత్సరం జిల్లాలో 375 ధాన్యం కొనుగోలు కేంద్రాల ను ఏర్పాటు చేస్తున్నామని, గతం కంటే 100 కేంద్రాలు ఎక్కువగా ఏర్పాటు చేస్తున్నామని, రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి గ్రామం నుండి దాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్,తదితరులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకురి రమేష్ ,పి ఏ సి ఎస్ చైర్మన్ సంపత్ రెడ్డి ,మాజీ జెడ్పిటిసి రామి రెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్లు, డిసిఓ ,ఇతర అధికారులు ,ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పరిపాలనపై కిషన్ రెడ్డి మాటలను ఖండిస్తున్నాం.

**-టిపిసిసి గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్**



**తరంగాలు ప్రతినిధి/ వరంగల్:**
అస్తవ్యస్తంగా కాంగ్రెస్ పాలన అంటూ సోమవారం వరంగల్ లో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడిన తీరును ఖండిస్తున్నట్లుటీపీసీసీ గీత సెల్ సెక్రటరీ రావుల వెంకట రమేష్ గౌడ్ తెలిపారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి పాలన పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు. దాన్ని జీర్ణించుకోలేక కిషన్ రెడ్డి కాంగ్రెస్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. దేశవ్యాప్తంగా ప్రధాని మోడీ గ్రాఫ్ పడిపోతుందని రాష్ట్ర అధ్యక్ష పదవి కాపాడుకోవడానికి కిషన్ రెడ్డి కాంగ్రెస్ పై దుష్ప్రచారం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఆరు పథకాలను అమలు చేసి మాట నిలుపుకుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలనపై మాట్లాడే నైతిక హక్కు బిజెపికి లేదని వెంకటరమేష్ గౌడ్ పేర్కొన్నారు.

# డీజే తో పుట్టినరోజు వేడుకలు..

**-కాంగ్రెస్ లీడర్ పై కేసు నమోదు..!**




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ ప్రభుత్వ ఉత్తర్వులు ఉల్లంఘించి అనుమతి లేకుండా డీజేతో పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న కాంగ్రెస్ లీడర్ పై కేసు నమోదైన సంఘటన నల్లగొండ జిల్లా మిర్యాలగూడలో చోటు చేసుకుంది. మిర్యాలగూడ పట్టణ టు టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. మిర్యాలగూడ పట్టణంలో 14వ తేదీ సాయంత్రం 5.30 గంటల సమయంలో మిర్యాలగూడ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ లీడర్ చిలుకూరు బాలకృష్ణ తన కార్యకర్తలతో కలిసి తన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్నారు. ప్రభుత్వ అధికారుల ఉత్తర్వులను ఉల్లంఘించి,ఎటువంటి అనుమతి లేకుండా ప్రజాశాంతికి భంగం కలిగించే విధంగా ఒక డీసీఎం లో డీజే బాక్స్ లను పెట్టి న్యూసెన్స్ క్రియేట్ చేసిన కారణంగా అట్టి డీజే ను సీజ్ చేయడమైనది. అంతే కాకుండా సదరు చిలుకూరి బాలకృష్ణ,నిర్వహాకులపై, డీజే యజమానీ పై కేసులు నమోదు చేయనైనదని తెలిపారు.

# మత్స్య కారుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన

**-శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్**



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా తరంగాలు న్యూస్**
చిట్యాల మండల పరిధిలోని జూకల్ గ్రామానికి చెందిన డబ్బాల దేవేందర్ మత్స్య కారుడు అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి పదివేయిలు రూపాయలు మరియు ఇరవై ఐదు కిలోల బియ్యం, ఐదు కిలోల వంట నూనె అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ మాట్లాడుతూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా లో ఉన్న మత్స్య కారులకి శ్రీ మిత్ర ఫౌండేషన్ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు రామన్న, నరసయ్య,మొగిలి, సమ్మయ్య,శంకర్, చంద్రయ్య, మండల యూత్ అధ్యక్షులు వెంకటేష్ మరియు సొసైటీ డైరెక్టర్ లు, మత్స్య కారులు పాల్గొన్నారు.

# మనస్తాపంతో గడ్డి మందు తాగి యువకుడు ఆత్మహత్య



**తరంగాలు / నర్సంపేట ఆర్సీ :**
మనస్థాపనతో గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్న ఘటన నెక్కొండ మండలం అప్పల్ రావుపేట గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్సై మహేందర్ తెలిపిన కథనం ప్రకారం వరంగల్ జిల్లా నెక్కొండ మండలం అప్పల్ రావుపేట గ్రామంలో దసరా పండుగ సందర్భంగా గొడవ జరిగింది. అనంతరం అదే గ్రామానికి చెందిన కొందరు యువకులు బరుపటి. గణేష్(22) అనే యువకుడిపై దాడి చేశారు. ఆ దాడితో మనస్తాపం చెందిన యువకుడు అదే రోజు రాత్రి తన ఇంటి స్లాబ్ పై గడ్డి మందు తాగాడు. విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు హన్మకొండలోని చక్రవర్తి హాస్పిటల్ కి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం రాత్రి సుమారు 7 గంటలకు మృతి చెందాడు. మృతుని తల్లి బరుపటి కృష్ణవేణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అదే గ్రామానికి చెందిన ఏడుగురు యువకులైన ఈసంపల్లి ప్రవీణ్. మచ్చ పృథ్వి,తాళ్ళ సతీష్,కొయ్యలసతీష్, జిల్లా సుమన్.తాళ్ళ.శ్రీను, కొయ్యల.సుమన్(చింటూ) అనే వ్యక్తులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## యువత అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి-పోతుగంటి అశోక్, గుర్కా పార్వతులు



**కడ్తాల్, తరంగాలు**

యువతకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోవా లని కడ్తల్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతుగంటి అశోక్, మాజీ సర్పంచ్ పర్వతాలు అన్నారు. మండల పరిధిలోని చల్లంపల్లి పంచాయతీలోని వంపుగూడెంలో.న్యాక్, తెలంగాణ భవన, ఇతర నిర్మాణ రంగ కార్మికుల సంక్షేమ మండలి సహకారంతో నిర్వహిస్తున్న శిక్షణ శిబిరాన్ని మంగళవారం నాడు వారు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మిక శాఖ ఆధ్వర్యంలో చేప డుతున్న శిక్షణ కార్యక్రమాలను భవన నిర్మాణ కార్మికులు వినియోగించుకోవాలని వారు అన్నారు. ఈరోజు కి 13 రోజులు నుండి యువతి యువకులు శిక్షణలో పాల్గొన్నారు.కార్యక్రమంలో సివిల్ ఇన్స్ట్రక్టర్ పుష్పాంజలి, ప్రభా కర్, గుర్క శివ , భావన కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ధరణి రికార్డుల్లో భూమి వివాదం బాధితురాలి ఫిర్యాదు



**వెల్దండ, తరంగాలు**

నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండల పరిధిలోని చెరుకూరు గ్రామ శివారు సర్వే నెంబర్ 76 ఊ. ఆ/2 లో మూడు గుంటల భూమి మరియు సర్వే నెంబర్ 82/ఆ/2/2 లో 18 గుంటల భూమి హైదరాబాదులోని మూసాపేటకు చెందిన మాచుపల్లి మాధవి పేరు మీద ఉంది. అయితే, ప్రస్తుత ధరణి రికార్డుల్లో అన్యాయంగా ఇతరుల పేరుపైన మార్పిడి చేయబడింది.ఈ విషయమై మాధవి, మంగళవారం మండల కార్యాలయానికి వచ్చి ఆమనగల్లు పట్టణానికి చెందిన ఆలేటి నారాయణ సాగర్ పై తహసీల్దార్ కార్తీక్ కుమార్ కి ఫిర్యాదు చేశారు. నారాయణ పై క్రిమినల్ కేసు నమోదు చేసి తన భూమి తిరిగి తన పేరు మీద నమోదు చేయాలని కోరారు. ఈ వివాదంపై ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని మాధవి విజ్ఞప్తి చేస్తున్నారు.

## అప్పు ఇచ్చిన,తీసుకున్న తగిన నిబంధనలు పాటించాలి

**-లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి.ఉత్తరయ్య**

**పెద్దమందడి తరంగాలు**




పెద్దమందడి(M)జగత్ పల్లి గ్రామంలో మంగళవారం వనపర్తి జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు ను నిర్వహించారు.లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ జి. ఉత్తరయ్య గ్రామస్తులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ కుటుంబ అవసరాలకు అప్పుగా తీసుకునేటప్పుడు ఇచ్చేటప్పుడు తగిన నిబంధనలు పాటించాలని అన్నారు. మోటార్ వెహికల్స్ చట్టాలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

## తాగునీటి పైపులైనుకు లీకేజీ

**-మరమ్మతు చేయించిన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి తిరుమలేష్**

**వనపర్తి తరంగాలు**



వనపర్తి పట్టణంలోని 24వ వార్డు ప్రజా కవి కాళోజి పార్క్ పక్కన నెల రోజుల నుండి తాగునీటి పైప్‌లైన్ లీకై నీరంతా వృథాగా పక్కనే ఉన్న రహదారి పైకి చేరింది. విషయం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమలేష్ సమస్యను మున్సిపల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి మంగళవారం మరమ్మతులు చేయించారు. వృథాగా పోతున్న తాగునీటిని చొరవ తీసుకొని పరిష్కరించినందుకు కాలనీవాసులు తిరుమలేష్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# బీసీ కులగణనలో ముదిరాజ్ లు విధిగా తమ పేర్లను నమోదు చేయించుకోవాలి

**-దశాబ్దాల కాలంగా ముదిరాజ్ కు అన్యాయం**

**-కుల గణనలో ముదిరాజు మత్స్య వృతిని ప్రత్యేకంగా నమోదు చేయించుకోవాలి**

**-ముదిరాజ్ లలో చైతన్యం తీసుకొచ్చి పేర్లు నమోదు చేసుకునేలా నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలి**

**-సంఖ్య పరంగా ముదిరాజ్ లకు ప్రభుత్వ పదవులు ఇవ్వాలి**

**-ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏలో మార్చాలి**

**-మత్స్య వృత్తి చేపట్టిన ముదిరాజ్ లకు ప్రభుత్వం సబ్సీడీలు అందించాలి**

**-తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్**



**తరంగాలు /మరిపెడ:**

రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన మొదలుపెట్టినందున రాష్ట్రంలోని ముదిరాజ్ అందరూ తమ పేర్లను విధిగా నమోదు చేయించుకోవాలని, పేరు చివరన ముదిరాజ్ అని పదం చేర్చి ముందుకు పోవల్సిన అవసరం ఉందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని అర్ అండ్ బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ గణన చేయడం సాహసోపేతం, శుభపరిణామమని దీనిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా పదవులు లేక అట్టడుగు వర్గాలు రోజురోజుకు అట్టడుగుకు పోకుంటూ, సంపద వర్గాలు మరింత సంపద పెంచుకుంటూ పోతున్నారే తప్పా ఆర్థిక విధానాలతోని ఆర్థిక వనరులను ఉపయోగించుకుని అట్టడుగు స్థాయిలో ఉన్న వెనకబడిన వర్గాలను ముందుకు తీసుకుపోవడానికి బీసీ కుల గణన ఉపయోగపడుతుండన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్ లకు దశాబ్దాల కాలంగా అన్యాయం జరుగుతుందన్నారు. జనాభా అనుగుణంగా పదవులు రాకా పార్టీ పరమైన, ప్రజా ప్రాతినిధ్యం వహించే పదవులు పొందక ముదిరాజ్ లు రోజురోజుకు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. జనాభా సేకరణలో అన్ని జిల్లాల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు గ్రామ స్థాయి వరకు కుల గణనలో పాల్గొని ముదిరాజ్ లలో చైతన్యం తీసుకువచ్చి తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ ల సంఖ్య బయటికొచ్చే విధంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర వరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు, రాష్ట్ర, జిల్లా, మండలాల కార్యవర్గం పని చేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో ముదిరాజ్ లు చేపట్టే వృత్తికి సంబంధించింది స్పష్టంగా మత్స్యకారులుగా నమోదు చేయించుకొని రాష్టంలో ముదిరాజ్ ల మత్స్యకార్మిక సంఖ్య చూపించే విధంగా ముదిరాజ్ కృతనిశ్చయంతో ముందుకు సాగాలన్నారు.కుల గణనలో మత్స్య వృత్తిని ముదిరాజ్ లు ప్రత్యేకంగా రాయించుకోవల్సిన అవసరం ఏర్పడిండన్నారు. రాష్టంలో 5 వేల పైచిలుకు ఉన్న మత్స్యపారిశ్రామిక సంఘాలలో 4500 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు అధ్యక్షులు ఉన్నారని, మత్స్య కార్మికులలో 90 శాతం ముదిరాజులే ఉన్నందున బీసీ గణన ముందు,గణన తర్వాతనైనా సంఖ్యకు అనుగుణంగా ముదిరాజ్ లకు రాష్ట్ర ప్రభుత్వ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం మత్స్య వృత్తి చేపట్టిన వారికి అనేక సబ్సీడీలు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సబ్సీడీలు అందించాలని కోరారు. ముదిరాజ్ లు బిసి డిలో ఉండటం వలన ఉద్యోగ,విద్య పరంగా దూరంగా ఉండి విద్య, ఉద్యోగాలకు నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వెంటనే బీసీ కమిషన్ ముదిరాజ్ లను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చే ప్రక్రియను చేపట్టవలసిన అవసరం ఉండన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గౌడుగు శ్రీనివాస్, జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారసంఘం చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్, ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం ముదిరాజ్, పెద్ది సైదులు ముదిరాజ్, మరిపెడ మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్ ముదిరాజ్, దంతాలపల్లి కార్యదర్శి సాదు రాములు ముదిరాజ్, జిల్లా ప్రమోటర్ చెన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గంగరబోయిన రమేష్ ముదిరాజ్, మారబోయిన కేశవ్ ముదిరాజ్, గౌడుగు'వెంకన్న ముదిరాజ్, ప్రసాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్.







**తరంగాలు /నల్గొండ ఆర్సి :**

నల్లగొండ సబ్ డివిజన్ పరిధిలోని నార్కట్ పల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐ.పి.యస్.తనిఖీ చేశారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ లో సిబ్బంది పని తీరు,పోలీసు స్టేషన్ పరిధిలోని స్థితిగతులు గురించి ఎస్ఐ ని అడిగి తెలుసుకుని రిసెప్షన్ మేనేజ్మెంట్, ఉమెన్ హెల్ప్ డెస్క్,స్టేషన్ రైటర్, లాక్ అప్, యస్.హెచ్.ఓ రూమ్ తదితర ప్రదేశాలను పరిశీలించారు.అనంతరం మాట్లాడుతూ ఫంక్షనల్ వర్టికల్స్ పటిష్ట అమలు పరుస్తూ సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకుంటూ ప్రజలకు అందుబాటులో ఉంటూ సంవర్ధవంతమైన సేవలు అందజేస్తు సత్వర న్యాయం చేసేలా కృషి చేయాలని అన్నారు. కమ్యూనిటీ పోలిసింగ్ ద్వారా గ్రామాలలో సిసిటీవి లు ప్రాముఖ్యత అవగాహన కల్పిస్తూ ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. సైబర్ క్రైమ్, డయల్ 100 వాటి వినియోగంపై విద్యార్థులు, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. హైవే వెంట ప్రమాదాలు జరగకుండా ప్రతీ రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ లు నిర్వహించాలని అన్నారు.జిల్లాలో దొంగతనాలు జరగకుండా పగలు,రాత్రి సమయాల్లో పెట్రోలింగ్ లు చేస్తూ ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని పాత నేరస్థుల కదలికలపై నిఘా పెడుతూ విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. అసాంఘిక కార్యకలాపాలు గంజాయి, జూదం, అక్రమ ఇసుక పి.డి.యస్ రవాణా లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి సారించి పటిష్టమైన చర్యలు తీసుకోని నియంత్రించాలని అన్నారు.ప్రతి ఫిర్యాదు దారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని, వారి ఫిర్యాదులను స్వీకరించి జవాబుదారీగా ఉంటూ బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పని చేయాలని తెలియజేశారు.




ఈ కార్యక్రమంలో ఎస్పి వెంట నల్లగొండ డి.ఎస్.పి శివ రాం రెడ్డి,చిట్యాల సి.ఐ నాగరాజు, నార్కట్ పల్లి యస్.ఐ క్రాంతి మరియు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఉన్నారు.

# ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ డిస్ట్రిక్ట్ కో - ఆర్డినేటర్ గా ఎన్నికైన మధూష అనిల్ రెడ్డి దాసరి

**తరంగాలు /చెన్నారావుపేట:**

చెన్నారావుపేట గ్రామానికి చెందిన మధుష అనిల్ రెడ్డి ఇంటర్నేషనల్ వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ డిస్ట్రిక్ట్ కో - ఆర్డినేటర్ గా ఎన్నికైనట్లు ఇండియా చీఫ్ కో - ఆర్డినేటర్ బింగి నరేందర్, తెలంగాణ స్టేట్ చీఫ్ కో- ఆర్డినేటర్ మడుపు రాంప్రకాష్ ప్రకటించారు. ప్రజల్లో ఉన్న ప్రతిభావంతులను వెలికి తీసి ఈ



ప్రపంచానికి పరిచయం చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న సంస్థలో తాను ఎన్నికైనందుకు మధుశ అనిల్ రెడ్డి ఆనందం వ్యక్తం చేసారు. వయస్సుతో సంబంధం లేకుండా విభిన్న ప్రతిభవంతులైనవారు ఎవరైనా ఇంటర్నేషనల్ వండర్ బుక్ అఫ్ రికార్డ్స్ కోసం 9381021442 నెంబర్ కి సంప్రదించవలసిందిగా పేర్కొన్నారు.